★ యువ ★
సెప్టెంబరు సంచిక మా. [illegible] ఇందులో మామూలు కథలు, వీరియల్సు తోపాటు బంకిమచంద్రుని సంస్కృతనవల 'చంద్రశేఖరుడు' వెలువడుతుంది. నేడే మీ కాపీకోసం ఏజంటుకు చెప్పండి.
హైదరాబాదు! మద్రాసు యువ

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 139



గురువారం 20-8-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

ఆహారసమస్య పరిష్కారానికి ప్రభుత్వ చర్యలు: కాంగ్రెస్ కార్యవర్గం సంతృప్తి

విధానాల ఆచరణతీరును అభివృద్ధి చేసే అవకాశం వున్నదని తీర్మానం

ముఖ్యమంత్రులకు ప్రధాని వ్రాసిన లేఖాంశాలపట్ల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

దేశంలో ఆహారసమస్యను ప్రభుత్వం పరిష్కారంచేస్తున్న పద్ధతిపట్ల కాంగ్రెస్ కార్యవర్గం నేడు సంతృప్తి ప్రకటించింది. ఈ విషయంలో ప్రభుత్వ విధానాలను అమలుజరపడంలో ఇంకా బాగా పనిచేయడానికి అవకాశం వున్నప్పటికీ, మొత్తంమీద ప్రభుత్వం ఈ వ్యవహారం విషయమై చేస్తున్న పనులు సంతృప్తికరంగా వున్నట్లు కాంగ్రెస్ కార్యవర్గం భావిస్తున్నది.

ఈ తీర్మానంలో కాంగ్రెస్ కార్యవర్గం ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన ఉత్తరంలోను, ఆ తర్వాత పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రవచించివున్న విధాన ప్రకటనపట్ల తన సమ్మతికూడా ప్రకటించి, హర్షాన్ని వెలిబుచ్చింది.

కాంగ్రెస్ కార్యవర్గం దేశ ఆహార సమస్యను గురించి ఆందోళన చెందినదై ఆ సమస్యను అన్ని రకాలుగా, విధాలుగాను చర్చించిందని, ఈ కష్టస్థితిని ఎదుర్కొనడానికి కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిన వివిధ చర్యలను సాకల్యంగా పరిశీలించిందని ఈ తీర్మానం పేర్కొన్నది.

విదేశాలనుంచి ఆహారధాన్యాల దిగుమతుల వల్ల, దేశంలో కారెన్సీ నోటులు బాగారాలే పరిస్థితి కన్పిస్తున్నందువల్ల దేశం ఈ ఆహార కష్టస్థితి తట్టుకోగల స్థితిలో వున్నదని కాంగ్రెస్ కార్యవర్గం భావిస్తున్నది.

ఈ కారణంచేత ప్రజలు ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో ఈ పరిస్థితిని ఎదుర్కొనడం తగునని విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానంలో ఇంకా ఇట్లా వుంది: "ఆస్ట్రేలియానుంచి, ఫ్రాన్సునుంచి గూడ గోధుమలను ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, ఆలోచనలను, తాయిలాలను, కంబోడియా, ఇంకా ఇతర దేశాలనుంచి అదనంగాబియ్యాన్ని తెప్పించడానికి చేస్తున్న ఆలోచనను, ప్రయత్నాలను కాంగ్రెస్ కార్యవర్గం ఉల్లాహంతో గుర్తిస్తున్నది. అంతేగాక కారెన్సీ నోటులు బాగా వండవచ్చునని దేశంలో అన్ని ప్రాంతాలనుంచి వస్తున్నవార్తలను కూడా కార్యవర్గం గమనించింది. ఈ దిగుమతుల మూలంగాను, ఈ మేలి పంటమూలంగాను దేశంలో ఆహారవిషయంలో ఎదుర్కొంటున్న పరిస్థితిని తట్టుకునేందుకు తగినంత గా ధాన్యపు నిల్వలు ఒనగూడ గలవని కార్యవర్గం భావిస్తున్నది.

"దిగుమతులద్వారా సమకూర్చుకున్న గోధుమలనుంచి ప్రతినెలా 675000 టన్నులగోధుమలను, తిగుమతిచేసుకున్న, దేశంలో చమకూర్చుకున్న బియ్యంనుంచి ప్రతి నెలా 12500 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం దేశంలో సరఫరా చేస్తున్నది. దేశంలో నాకు దుకాణాల సంఖ్య 80,000 లకు పెంచబడింది. విరుదు దేశంలో ఈ రకం దుకాణాల సంఖ్య 55000 గా మాత్రం వుంది. పట్టణాలలో నేమి, పల్లెటూళ్లలో నేమి దాదాపు 50 మిలియన్‌మంది బియ్యము, గోధుమలు కంట్రోలు ధరలకు, సబ్సిడీ ధరలకు సరఫరా చెయ్యబడుతున్నాయి. పరిస్థితి బాగుపడే టంతవరకు ఈ ఏర్పాటు ఇట్లానే కొనసాగుతుంది. అయితే 450 మిలియన్‌ల జనాభా వున్న ఈ జాతిని ఎట్లకాలమూ దిగుమతి ధాన్యాలతో పోషించడం సాధ్యంకాదు. 1963-64 లో దేశంలో 36 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయింది. అనేక కారణాలచేత గోధుమ పంట ధెబ్బతింది. మామూలుగా 11.5 మిలియన్ టన్నులుగా వండే గోధుమపంట ఈ సంవత్సరం 9.7 మిలియన్ టన్నులుగామాత్రం వుంటుందని అంచనా వేసున్నారు. తృణధాన్యాలు బాగా పండినా, గడచిన సంవత్సరాలలో ఎక్కువట్లు అవి మార్కెట్లకు ఎక్కడం లేదు. ఇందువల్ల దేశంలో అనేక ప్రాంతాలలో కొరత ఏర్పడుతోంది. ధరలు పెరుగుతున్నాయి."

ఈ తీర్మానం మొత్తం ఆరుపేజీలువుంది. నిరుటికంటే ఈ ఏడు ఆహారధాన్యాలు 2.8 శాతం అధికంగా లభ్యం అవుతున్నాయని, అయితే జనాభాగూడా పెరుగుతున్నందువల్ల ఈ పెరుగుదల ఆటిరకుండా పోతున్నదని ఈ తీర్మానంలో కార్యవర్గం పేర్కొన్నది.

"ధరలు పెరిగాయి. స్థానికంగా, తాత్కాలికంగా కొరత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నది. అంతేగాక సరుకు పంపిణీ పద్ధతిలో ఏర్పడిన అతుకుస్థితులను గూడా అవి ప్రదర్శిస్తున్నాయి." అని కార్యవర్గం ఈ తీర్మానంలో పేర్కొన్నది.

ధాన్యాలను దొంగవాటుగా దాస్తున్నవారి విషయంలో ప్రభుత్వం తీసుకునేచర్యలను ప్రజలు మనసారా బలపరచగలరని, ఈవిధంగా దొంగనిల్వలు పోసి అక్రమ లాభార్జనకోసం కృత్రిమపు కొరతలను సృష్టిస్తున్న సాంఘిక దుర్జాతులపై ఎటువంటి చర్యను ప్రభుత్వం తీసుకున్నా దేశం ఆ చర్యను సమర్థించగలదని ఒక ఘనవిశ్వాసాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభివ్యక్తం చేసింది.

కొరతవలనే ఆహారధాన్యాలను అధికంగా సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన అమెరికాప్రజలను, ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభినందించింది. కృతజ్ఞత తెల్పింది.

దేశంలో ఆహారధాన్యాల విషయంలో స్వల్పమైన కొరతలు ఏర్పడుతున్నప్పుడు, పర్తకులూ ఉత్పత్తిదారులూ గూడ సరుకును బిగపట్టి పుంచడవికి ఉన్ముఖులవుతూ వుంటారని, ఇందువల్ల కొరత తీవ్రతరంఅవుతూ వుంటుందని కార్యవర్గం ఈ తీర్మానంలో పేర్కొన్నది. "ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన ఉత్తరంలో ఈ సమస్యను గురించి ప్రస్తావించి వున్నారు.

(5-వ పేజీ చూడుడు)

లాహోరులో కుంభవృష్టి

78 ఇళ్ళు కూలినందున 15 మందికిపైగా మృతి

లాహోర్, ఆగస్టు 19: లాహోరులో వానలు విపరీతంగా కురిసిన పలితంగా 78 ఇళ్ళు కూలిపోయాయి. తత్ఫలితంగా మరణించినవారు 15 మందికి తక్కువ ఉండరని, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

లాహోరు పట్టణంలోని పల్లపు ప్రాంతాలలో పడుతోతువరకు నీళ్ళు నిలబడిఉన్నాయి. 24 గంటలకన్నా తక్కువ వ్యవధిలో 8 అంగుళాల వర్షం కురిసింది. నిద్యుచ్ఛక్తి సరఫరాకు, సమాచార సౌకర్యాలకు ఆటంకం కల్గింది.

చాలా తక్కువమంది పోలీసుల కారణంగా నిన్న ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు.

ఆచార్య భావే ఆరోగ్యం

సేవాగ్రామం, ఆగస్టు 19: ఆచార్య భావే తమకు చేసిన మస్సేజ్‌నుంచి బాగాకోలుకుంటున్నారు. ఇన్నాళ్ళ ఉపవాసం అయిన ఉస్తోగ్రత 97.6 డిగ్రీలుగా వుంది. "పల్సు" రేటు నిమిషానికి 76 గా వుంది.

జనాభావృద్ధిప్రణాళిక వ్యవస్థకే ప్రమాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18:

జినాభా ప్రస్తుతరేటులో పెరగడం కొనసాగితే ప్రణాళికా వ్యవస్థకు - అభివృద్ధికృషికి తీవ్రమయిన ప్రమాదంగా ప్రణాళికాసంఘం భావించింది.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక లోలోకు ఆరోగ్య కార్యక్రమాలను సంఘం నిన్నటి రోజు చించింది. 1976 అనగా బడవ ప్రణాళికాకాలం ఆఖరువాటికి వేయికి 28 మాత్రమే జనవరేటు వుండేట్లు చూడాలని అభిప్రాయపడ్డట్లు తెలిసింది. వైద్య సౌకర్యాలు, నీటి సప్లయి, వైద్యవిద్య, అంటువ్యాధుల నిరోధం కుటుంబ నియంత్రణ, వగైరా కార్యక్రమాలకు ఆరోగ్యశాఖ రు 2173 కోట్లు కేటాయించింది. కుటుంబ నియంత్రణ, గ్రామాలకు వైద్యసౌకర్యాల విస్తరణ, నీటిసప్లయి పథకాలు గురించి నేడు ప్రణాళికా సంఘం చర్చించింది ఏ పథకాలకు ప్రాధాన్యం ఏలా ఏర్పాటుచేయాలి అనే విషయం గురించి ఆరోగ్యశాఖ వివరాలు తెల్పాలని నిశ్చయించింది.

పెద్దపట్టణాలలో దేనికిచెంద ఎంత ఖర్చు చేయాలి అన్నదాన్ని గురించి ఇంకా ప్రణాళికా సంఘం ఇంతవరకు తీర్మానం చేయలేదు. అభివృద్ధికి సంబంధించిన ప్రతిరంగం, దానిలో నిర్ణయించదగు నమూనాక్రమం సాధ్యాసాధ్యాలు నీటి విషయం స్థూలంగా పరిశీలించింది. గృహనిర్మాణం సహా కొన్ని కార్యక్రమాలు గురించి తిరిగి సమీక్షించేవలసి వుంది.

ఈలోగా అనేక చతుర్థప్రణాళికను నిధుల గురించి ప్రణాళికా సంఘం పునఃపరిశీలన గావిస్తుందని తెలుస్తున్నది. మొత్తం ఖర్చు గురించి తాత్కాలిక నిర్ణయం గావించాక ఆయా రంగాల కార్యక్రమాలకు కేటాయింపులు నిర్ణయిస్తుంది. ఒక ముసాయిదా నివేదికను జాతీయాభివృద్ధి మండలి సమర్పిస్తుంది. మండలి సమావేశం తేదీను ప్రధానమంత్రి ఇంకా నిర్ణయించలేదు బహుశా వచ్చేనెలలో జరుగవచ్చు.

నేటి సమావేశం నిర్మాణాత్మకదృష్టితో ఆరోగ్యశాఖ రమ ప్రతిపాదనలను సవరించుకోవడంగాని స్థిరీకరించడం ప్రతిపాదనలు చేయడంగాని జరిగాలని నిశ్చయించబడింది. వాటిని మళ్లీ సంఘం చర్చిస్తుంది.

జననాలరేటు వేయికి 39 వున్నట్లు తెలియజేయబడినవార్త సరికాదని పలువురు భావించారు. ఢిల్లీ సమీప గ్రామ ప్రాంతాలలో ఈరేటు 55 వరకు వుంటోందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

చతుర్థ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ పథకాలకు ఆరోగ్యశాఖ రు 101 కోట్లు ఏర్పాటుకాగా వృద్ధిచేయబడింది. మూడవ ప్రణాళికలో రు. 27 కోట్లు మాత్రమే కేటాయించింది.

నేటి సమావేశంలో ఆరోగ్య మంత్రిణి శ్రీమతి సుశీలానయ్యరు పాల్గొన్నారు. చతుర్థ ప్రణాళికలోని రంగాలవారీ కార్యక్రమ పరిశీలన నేటితో ముగిసింది.

ఉత్తరప్రదేశ్‌లో ఆహార ఆందోళన

అల్మాబాదు, ఆగస్టు 18: యు. పి. లో ఆహారసమస్యకు సంబంధించిన ఆందోళన అల్మాబాద్‌లోనేగాక, లక్నోలో, కాన్పూర్‌లో, గోరఖ్‌పూర్‌లో గూడ జరిగింది.

అల్మాబాదులో జరిగిన ఒకచోట పోలీసు-పైరాళ్ళు రువ్వారు. ఈ సందర్భంగా ఒక డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుకు, హోంగార్డ్ కంపెనీ కమాండర్‌కు, సబ్-ఇన్‌స్పెక్టర్‌కు, ముగ్గురు కాన్‌స్టేబుళ్ళకు దెబ్బలు తగిలినట్లు జిల్లాపోలీసుస్టేషను వర్గ టించారు.

ఈ సందర్భంగా పోలీసులు 93 మందిఅరెస్టు చేశారు.

అల్మాబాదులో జరిగిన లాఠీఛార్జి పల్లగిన, కర్ర దెబ్బలుతగిలి మొత్తం 24 మంది క్షతగాత్రులైనారు. బరేలీలో జరిగిన ఒక కాల్పుతో ఒకరు మరణించారు. పర్లదుకాణాలు దోచుకున్నారు. ప్రభుత్వ రవాణా బస్సును పాడుచేశారు.

నాగభూమిలో కాల్పుల విరమణ

ఆరంభంలో ఒకనెల రోజులు మాత్రమే అమలు

షిల్లాంగ్, ఆగస్టు 19: ప్రభుత్వానికి, అజ్ఞాతవాసంలోఉన్న నాగవిద్రోహులకు కుదిరిన ఒప్పందం ప్రకారం నాగభూమి అంతటా మణిపూర్‌లో కొన్ని భాగాలలో సెప్టెంబర్ 6 నుంచి కాల్పుల విరమణ అమలులోకి వస్తుందికాని ఆరంభంలో ఆ రోజునుంచీ ఒక నెల రోజులపాటుమాత్రమే ఈ ఒప్పందం అమలులో ఉంటుంది.

నాగాలాండ్ గవర్నర్ విష్ణుసహాయ్ శాంతి సంధానికి వ్రాసినలేఖలో ఒప్పందానికి సంబంధించి షరతులు వివరించారు.

అజ్ఞాతవాసంలోని నాగనాయకులతో చర్చలకు భారతప్రభుత్వం ప్రతినిధులను సంపుతుందని నాగప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొంటారని శ్రీ సహాయ్ ఈ లేఖలో పేర్కొన్నారు.

ఒప్పందం అమలులో ఉన్నంతకాలమూ, ప్రభుత్వము, అజ్ఞాతవాసంలోని నాలుగు పోరాటంచర్యలు నిలిపివేస్తారు.

కాల్పుల విరమణ ఒప్పందం షరతులను అజ్ఞాతవాదుల తరఫున ముగ్గురు నాయకులు జషీల్‌హాంగ్, బిషెటోమిడన్, ఖెంనిటోలు ఆమోదించారు.

ప్రభుత్వానికి, అజ్ఞాతవాసంలోని నాగ నాయకులకు మధ్య సంప్రతింపులు జరిగేందుకు వీలు కల్పించడమే కాల్పుల విరమణ ఒప్పందం ఉద్దేశ్యమని, ఈ లేఖలో వివరించబడింది.

శాంతి సంప్రదింపులు ఏ తేదీన ప్రారంభమవాల్సిందీ చర్చిస్తున్నారు. కాని సెప్టెంబర్ 10 ఆ ప్రాంతాల ప్రారంభం కావచ్చునని తెలుస్తోంది.

కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నంతకాలము, చాటున ఉండి కాల్చడం. పొంచిఉండి మీదపడటం, బలవంతంగా ఏత్తుకపోవడం. విద్రోహచర్యలకు మందిని సమీకరించడం, రక్షకబలాలపైనా పట్టణాలపైనా, పరిపాలనా కేంద్రాలపైనా దాడి చేయడం, కాల్పులు సాగించడం, మొదలైన ఏమీ చేయబోమని నాగవిద్రోహులు ఒప్పందంలోని షరతులప్రకారం అంగీకరించారు. అలాగే పట్టణాలలోగాని పరిపాలనా కేంద్రాలలోగాని, లేదా రక్షణబలాలచౌకీలుఉన్న పాంతాలలోగాని, ఆయుధాలు పుచ్చుకుని, యూనిఫారం ధరించి తిరుగబోమని, రక్షణబలాల చౌకీకి నెయ్యి గబాలలోపు వెళ్లమని మాట ఇచ్చారు.

లడక్‌లో చౌకీలు ఎత్తివేతకు చైనాసమ్మతి?

సింహళ పార్లమెంటులో ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ బండారనాయకే వెల్లడి

కొలంబో, ఆగస్టు 19: లడక్‌లోని నిస్సైనిక మండలంలో చైనాసెలకొల్పిన ఏడు చౌకీలను చైనా ఎత్తివేసి అక్కడినుంచి ఉపసంహరించుకోవచ్చని, ప్రధానమంత్రి సిరిమావోకు పార్లమెంటరీ కార్యదర్శియైన ఫేలిక్స్ బండారనాయకే నేడు పార్లమెంటులో వెల్లడించారు.

శ్రీమతిసిరిమావోబండారనాయకే ఈ సమస్యతో సంబంధంఉన్న పక్షాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లుకూడా శ్రీ ఫెలిక్స్ బండారనాయకే తెలియజేశారు.

మలయా కోసం గాలింపు

కౌలాలంపూర్, ఆగస్టు 19: మలయా సైబుతి కోసం లో దిగిన ఇండోనీషియా సైనికులకై గాలింపు ఇంకా జరుగుతున్నది. నిన్న మధ్యాహ్నంవరకూ ఇద్దరు ఇండోనీషియన్ సైనికులు మరణించటం, 16 గురు పట్టుబడటం జరిగింది.

కొత్తరకం రష్యన్ రవాణావిమానాలు

కొనుగోలుకు భారత్ కృషి

టి.టి.కె; చవాన్ మాస్కోయాత్ర లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

రవాణా విమానాలు, ముఖ్యంగా ఆంటొనొవ్-12 తరగతి విమానాలు సమకూర్చు కొనేందుకై మాస్కోతో కొత్త ఒప్పందం చేసుకొనేందుకు భారత్ యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

సరిహద్దులలో రోడ్లనిర్మాణం హుటాహుటిగా సాగుతున్నప్పటికీ సరిహద్దుకేంద్రాలకు సప్లయిలు అందజెయ్యడానికి రవాణా విమానాలపైనా భారతసైన్యం ఆధారపడవలసివస్తున్నది.

ఆగస్టు 28 వ తేదీనుంచి రష్యా సందర్శించనున్న చవన్ ప్రతినిధివర్గం మరికొన్ని సోవియెట్ విమానాలను ఖరీదుచెయ్యడం పైనా సోవియెట్ ఉన్నతాధికారులతో చర్చించనున్నది.

ఇంకకుముందు, అమెరికా సహాయఒప్పందం క్రింద సి-130 తరగతి జెట్ రవాణా విమానాలు సప్లయి చెయ్యవలసిందని అమెరికాప్రభుత్వాన్ని భారత్ ఒత్తిడి చేసింది. కొంతకాలం వినియోగించుకోడానికి కయితే వాటిని యివ్వగలమని అమెరికా చెప్పివున్నది. వాటికియిచ్చి తర్వాత తీసుకొని వెళ్లిందికూడా.

చవన్ బృందం మాస్కోకు ఒకజాబితాను తీసుకొని వెడుతున్నదని, అయితే అక్కడ పరంచేసే సామాగ్రిగురించి ఆర్థికవిషయంగా సమగ్రమైన మంతనాలు జరుగగలవని అభిజ్ఞులు అంటున్నారు. వారు తెలిగిచ్చిన మీదటఆర్థికమంత్రి నాయకత్వాన ఒకఆర్థిక ప్రతినిధివర్గం రష్యాకు వెళ్ళనున్నది. అప్పుడు ఇందుకు సంబంధించిన డబ్బు వ్యవహారాలు గురించి మంతనాలు జరుగుతవి.

భారతప్రభుత్వం దేశరక్షణ కృషికి సంబంధించి ఒక పంచవర్ష ప్రణాళికను వేసుకొనివుంది. ఈ ప్రణాళికకు రష్యా ఎంతవరకు సహాయం చెయ్యగలదో చవన్ ప్రతినిధివర్గం ప్రధానంగా సోవియెట్ అధికారులతో చర్చిస్తుంది.

ఇది ఇలావుండగా ప్రాముఖ్యమైన ఆధునిక ఆయుధాలను చైనా సరిహద్దునకం భారత సైన్యానికి సమకూర్చడానికి రక్షణశాఖ శీఘ్రగతిని కృషి చేస్తున్నది.

కొత్తగా ఏర్పాటయిన ఆరు పర్వత పోరాట డివిజన్‌లకు, ఇతరడివిజన్‌లకు వీలైనంతత్వరగా సెమి ఆటోమెటిక్ రైఫిల్సును, ఆటోమేటిక్ ఆయుధాలను సమకూర్చాలని ప్రభుత్వం సంకల్పం.

కలకత్తా సమీపానకల ఇసాపోర్ రైఫిల్ ఫ్యాక్టరీలో ఎక్స్‌నిమీ-ఇ-వెలకు 2600 కంటె ఎక్కువగా సెమి ఆటామాటిక్ రైఫిల్సు-ఉత్పత్తి అవుతున్నది. కాగా బోల్ట్ యాక్షన్ రైఫిలును మరింత శక్తిమంతమైన ఆయుధంగా తయారు చేస్తున్నారు.

దక్షిణ భారతంలో ఆటామేటిక్ రైఫిల్ ఫ్యాక్టరీ వెలకొల్పేందుకు మద్రాసు ప్రభుత్వం ఏడుకోట్ల రూపాయల పెట్టుబడి కలుగజేసింది. ఫ్యాక్టరీ నిర్మాణానికి తొలుత కోట్ల రూపాయలు మంజూరు చేసిందికూడా.

ఒక్కొక్క పర్వతప్రాంత పోరాట డివిజన్‌కు 25 కోట్ల రూపాయల సామగ్రి సమకూర్చేందుకు అమెరికా, బ్రిటిన్‌లనుంచి సహాయం వస్తున్నది. ఈ సంవత్సరాంతంలోగా పెక్కు డివిజన్‌లకు ఆధునిక ఆయుధాలు అమరగలవని ప్రవీణులు అంటున్నారు.

ఆహార సమస్య మహిళల సహకారం

శ్రీమతి ముకుల్ బనర్జీ హామీ

హైదరాబాద్, ఆగస్టు 19: అఖిలభారత కాంగ్రెసు సంఘం మహిళా విభాగానికి చెందిన శ్రీమతి ముకుల్ బెనర్జీ నిన్న రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డిని కలుసుకుని రాజధానిలోని, రాష్ట్రంలోని ఆహారపరిస్థితిని చర్చించారు.

ఆహారపరిస్థితిని చక్కబరచటకు ప్రభుత్వము తీసుకొనే చర్యలలో ప్రతిరోజూ కాంగ్రెస్ మహిళావిభాగము సంపూర్ణ సహకారము వుంటుందని ఆమె మంత్రితో హామీఇచ్చారు.

సాయంత్రం గాంధీభవన్‌లో ప్రతిరోజూ కాంగ్రెసు మహిళావిభాగము సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ ఆహారం పంపిణీలో ప్రభుత్వఅధికారులతో మహిళలు సహకరించాలని శ్రీమతి బెనర్జీ కోరారు.

పిరియా సంఘాలను ఏర్పాటుచేసి చౌకదుకాణాలను నిర్వహించాలని పరిశీలించే అధికారులను తెలియజేస్తూ వుండాలని మహిళలకు విజ్ఞప్తిచేశారు.

సహకార రేషనింగు అధ్యక్షుడు శ్రీ ఎర్రంనత్య నారాయణ ఆహారపరిస్థితిని వివరించారు. ప్రారంభంలో శ్రీమతి శాంతాబాయి స్వాగతము చెప్పారు. శ్రీమతి ఖదీజా అలంఖాన్ మీద సందర్శనమర్పణ చేశారు.

సైప్రస్ విదేశాంగ మంత్రి మాస్కో ప్రయాణం

సోవియట్ సైనికసహాయంపై చర్చలు: కెనెడియన్ జెట్టు వినియోగం: అటావా హెచ్చరిక

ఏథెన్స్, ఆగస్టు 19:

సైప్రస్‌కు వాగ్దానం చేయబడిన సోవియట్ సైనికసహాయాన్నిగురించి చర్చించేనిమిత్తం తాను మాస్కో వెళ్తున్నట్లు సైప్రస్ విదేశాంగ మంత్రి స్పైరాస్‌కి ప్రియానో యిక్కడి వెల్లడించారు.

తాను మాస్కోకు ఏ తేదీన బయలుదేరేదీ యింకా నిర్ధారణకాలేదని ఆయనఅన్నారు.

ఇదిలా ఉండగా కెనడా విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ పాల్‌మార్టిన్, నిన్న అటావాలో కామన్సు సభలో మాట్లాడుతూ, గ్రీస్, టర్కీ, వైమానికబలాల్లోని కెనడలో నిర్మింపబడిన సేవర్‌జెట్ యుద్ధవిమానాలను, సైప్రస్‌పై జరిగే ఏవిధమైన చర్యలలోనూ వినియోగించరాదని హెచ్చరించారు.

సమితి తాలూకు సైప్రస్ మధ్యవర్తి శ్రీ వికారో త్సోమియోజా పదవిని తాత్కాలికంగా నిర్వహించ నలసినదిగా అక్కరాజ్యసమితి యూరోపియన్ కార్యాలయం డైరెక్టర్ సీవాల్ వయర్ స్పెన్సర్‌ని కోరినట్లు సమితి ప్రతినిధి ఒకరు న్యూయార్క్‌లో నేడొక ప్రకటన చేశారు.

సైప్రస్‌లోని టర్కిష్ సైప్రియట్లపై విధించబడిన నిర్బంధాన్ని సడలించటానికి అధ్యక్షుడు మెకారియోస్ అంగీకరించినట్లు వార్తా నికోషియాలో జారీచేయబడిన సమితి ప్రకటనమీద తెలియవచ్చింది.

టీవా, కొక్కినా, లెఫ్కా, లిమ్నిటిస్, నికోషియాలాంటి పెక్కు టర్కిష్ సైప్రియట్ ప్రాంతాలపై విధించబడిన కఠినమైన ఆర్థిక నిర్బంధాలను తొలగించటంలో కొన్ని ఆచరణ యోగ్యమైన ఏర్పాట్లను రూపొందించటాన్నిగురించి సమితి ప్రత్యేకప్రతినిధి సీవాల్‌గారోస్పెన్సర్ అర్చిబిషప్ మెకారియోస్‌ను, ముగ్గురు గ్రీక్ సైప్రియట్ మంత్రులను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

సైప్రస్ వైరుధ్యవిభాగంలోని స్ట్రీమా టర్కిష్ సైప్రజలకు విటిపరిధిలను రక్షణంతిరిగి ఏర్పాటుచేయటానికి సైప్రస్ ప్రభుత్వం అంగీకరించింది, అక్కడి ప్రజల ఆర్థికానికి తీవ్రప్రమాదం ఏర్పడటాన్నిబట్టి సైప్రస్ ప్రభుత్వం యిందుకు సమ్మతించిందని సమితి ప్రతినిధి బయట ప్రకటించారు.

స్ట్రీమార్‌లోని టర్కిష్ సైప్రియట్ మార్కెట్‌కు ఆహార సప్లయిలు లభించిన అవసరవస్తువులు రవాణాకావటంలో జాప్యం చేసుకోకుండా ఉండటానికి గూడా ప్రభుత్వం అంగీకరించిందని ఈ ప్రతినిధి తెలిపారు.

విజయవాడలో రైల్వే సిబ్బందికి 342 ఇళ్లు

నిర్మించదలచినట్లు చోప్రా వివరణ: రైల్వేఇన్‌సిట్యూట్ విస్తరణకు శంకుస్థాపన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 19: విజయవాడపట్టణంలో రైల్వే సిబ్బందికిగాను 342 ఇళ్ళు నిర్మించడానికి ప్రతిపాదన జరిగినదని డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. చోప్రా వెల్లడించారు.

గతసాయంత్రం ఇక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ విస్తరణ కార్యక్రమం తాలూకు నిర్మాణాలకు దక్షిణ రైల్వేప్రధాన ఇంజనీరు, శ్రీ ఎస్ రామమూర్తి శంకుస్థాపనచేశారు. ఈ పండగలోగా అతిథులను స్వాగతంపలుకుతూ రైల్వేసిబ్బంది క్వార్టర్స్‌కు గాను కేటాయించదగు 96 లక్షలలో వచ్చే ఏడాదికిగాను యూ డివిజనుకు రు 45 లక్షలు కేటాయించడమైనదనీ, విజయవాడపట్టణంలో రైల్వే సిబ్బందికిగాను 342 ఇళ్ళు (క్వార్టర్స్) నిర్మించడానికి ప్రతిపాదనజరిగినదని శ్రీ చోప్రా చెప్పారు. విజయవాడ డివిజన్‌లలోని మూడు మాధ్యమిక పాఠశాలను హైస్కూళ్లుగా చేసేందుకు కృషిజరుగుతున్నదనికూడా ఆయన చెప్పారు. రైల్వేఇన్‌స్టిట్యూట్ విస్తరణకు, ఇన్‌స్టిట్యూట్ చేసే మార్పులకుగాను రు 95 వేలు ఖర్చవుతుందని అంచనా.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (నిర్మాణవిభాగం) శ్రీ జి. హెచ్ సభకు అధ్యక్షతవహించారు. చీఫ్ ఆపరేటిం సూపరింటెండెంటు శ్రీ రాజగోపాలన్, శ్రీ ఎ. వి. జి, రాజ్యసభ్యుడు ఉపన్యసించారు. ఇన్‌స్టిట్యూట్ యూజనన్యవంధూధ్యక్షుడు శ్రీ జి. జి. రావు వందనసమర్పణచేశారు.

మద్రాసుకు గోధుమ సప్లయిల హెచ్చింపు

ముఖ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: మద్రాసు రాష్ట్రానికి గోధుమసప్లయిలు వచ్చేనెలనుంచి పెంచడానికి కేంద్రఆహారశాఖ అంగీకరించింది.

మొదట్లో నెలకి కోటాలను 50 శాతానికి ఆ పిదప మళ్లీ 40 శాతానికి తగ్గించివేశారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను కలుసుకుని మా మూలు కోటాలో 60 శాతంమరియు పెంచమని కోరారు. ఇందుకు ఆయన అంగీకరించినట్లు శ్రీ భక్తవత్సలం వెల్లడించారు. తీనితో జేకేరీకు పిండి సరఫరాకు సప్లయిలు వచ్చేనెల దాటాక పునరుద్ధరించబడగలవు.

* వర్గ ప్రకటనలు *

కావలెను.

రన్నింగు ఆర్డరులో వున్న ఒక (లాక్టరు ఖరీదుకు కావలెను. వివరములు ఈ క్రింది ఎడ్రసుకు తెలుపవలయును. హెచ్.బి సోమయ్య, పిప్పర (పిప్పర పోస్టు) తాడేపల్లిగూడెం తా॥.

సత్యవేడు మర్చెంట్సు అసోసియేషన్

సత్యవేడు - చిత్తూరుజిల్లా -

ఈ క్రింద వివరించిన నిబంధనల (పకారము సత్యవేడు మర్చెంట్స్ అసోసియేషన్ "రిజిస్ట్రార్డు కంపెనీగా నమోదు చేయుటకుగాను రిజిస్ట్రారు ఆఫ్ నాన్ (ట్రేడింగ్ ఫిరమ్స్ మరియు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ హైదరాబాదువారికి అప్లికేషన్ పంపడమైనదని యిందుమూలముగా తెలియజేయడమైనది. అందుకు అభ్యంతరములున్నవారు పై ఆఫీసువారికి యీ నోటీసు తేదీ నుండి 15 రోజులు లోపుగా తెలియజేయవచ్చును.

నిబంధనలు

(1) సత్యవేడు వర్తకుల వ్యాపార అభివృద్ధికే గాను, ఇకనుండి దేశములోని అందరితోను వ్యాపార (ప్రోత్సాహము చేయుటకుగాను

(2) గవర్నమెంటుతోను, యితరులతోను అన్ని సంస్థలతోను సత్యవేడు వ్యాపారస్థుల పరంగా కరెస్పాండెన్సు చేయుటకుగాను.

(3) సత్యవేడు వ్యాపారస్థులకు అన్ని విధముల (ప్రోత్సాహము సహాయము చేయుటకుగాను సత్యవేడు మర్చెంట్సు అసోసియేషన్ స్థాపించుటకు అనుమతి యివ్వవలయునని ప్రార్థించుచున్నాము.

కె. నారాయణశెట్టి, సెక్రటరి.

డి ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా (ప్రభుత్వ యాజమాన్యములోని సంస్థ)

జయపూరు (కోరాపుట్)

కలప వేలము నోటీసు

పాల దుంగలు, కోసిన ముక్కలు, పలకలు, చేటలు వగైరాలు భారీయెత్తున ఈ క్రింది సా మిల్లులలో అనుకూలముగా పేర్చి యుంచబడిన కలప, సెంట్రల్ సా మిల్లు, జయపూరు నందు 1964 సెప్టెంబరు 8 తేదీ మంగళవారము ఉదయము 11 గంటల నుండి బహిరంగ వేలములో విక్రయింపబడును. కొనదలచినవారందరు వేలము పాటలో పాల్గొనుటకు ముందుగా కలపను తనిఖీ చేసికొనగోరడమైనది. కావలసిన యితర వివరములకు ఆయా సబ్ డివిజనల్ మేనేజర్లకు గాని, లేక క్రింది సంతకపుదారునకు గాని వ్రాసి తెలిసికోవచ్చును.

మూతిని సా మిల్లు, మాతిలి.	మమూరు పరిమాణం	11,000 ఘ॥అ॥ కోత కలప.
(పియంబుల్ సా మిల్లు, జయపూరు		26,000 ఘ॥అ॥ కోత కలప.
సెంట్రల్ సా మిల్లు, జయపూరు		5,000 ఘ॥అ॥ కోత కలప.
		1,00,000 ఘ॥అ॥ గుండ్రని కలప.

ఎస్. పి. పాణి,
డివిజనల్ మేనేజరు, జయపూరు.

భళ్ళారి సివిల్ జడ్జి కోర్టు

O. S. No. 32/64

వాదులు: ఆర్లిహల్లి హనుమంతప్పపెట్టి, వర్తకము, హోస్పేట (బళ్ళారిజిల్లా).

(ప్రతివాది: మాలెళ్ల భీమారావు, బిక్కవోలు కృష్ణాజిల్లా.

1 వ (ప్రతివాదికి నోటీసు

ఈ దావాలోని 1 వ (ప్రతివాది రెండు పార్టీరీ రైల్వే ఇన్‌వాయిస్‌లు వాదికి యిచ్చి, అందుకుబదులుగా శ్రీవెంకటరమణ బాయిల్డ్ రైస్ అండ్ ఆయిల్ మిల్సు కంట్రాక్టర్స్ కంపెనీ బిక్కవోలు వారిపేర (వస్తుతము సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడుచున్న కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్, సిండికేట్ లిమిటెడ్, హోస్పేట, వారి కాకినాడ (బాంచి మీద వెంబరు 709378/తేది 13-11-63గల క్రెడిట్ అకౌంట్ పేయీ డిమాండ్ (డ్రాఫ్ట్ రు. 20,000 (రూపాయలు యిరవై వేలకు) తీసికొనిపోయి వాదిని దగా చేసినందునియు, సదరు డిమాండ్ (డ్రాఫ్ట్ మొత్తము వసూలుచేసికొనుటకు వాదియే సరియైన హక్కుదారుడని (పకటించవలసినదనియు వాదిపై దావా దాఖలు చేసియున్నాడని తెలుపడమైనది.

మూతిని సా మిల్లు, మాతిలి. } 11,000 ఘ॥అ॥ కోత కలప.
(పియంబుల్ సా మిల్లు, జయపూరు } 26,000 ఘ॥అ॥ కోత కలప.
సెంట్రల్ సా మిల్లు, జయపూరు } 5,000 ఘ॥అ॥ కోత కలప.
1,00,000 ఘ॥అ॥ గుండ్రని కలప.

ఎస్. పి. పాణి,
డివిజనల్ మేనేజరు, జయపూరు.

భళ్ళారి సివిల్ జడ్జి కోర్టు

O. S. No. 32/64

వాదులు: ఆర్లిహల్లి హనుమంతప్పపెట్టి, వర్తకము, హోస్పేట (బళ్ళారిజిల్లా).

(ప్రతివాది: మాలెళ్ల భీమారావు, బిక్కవోలు కృష్ణాజిల్లా.

1 వ (ప్రతివాదికి నోటీసు

ఈ దావాలోని 1 వ (ప్రతివాది రెండు పార్టీరీ రైల్వే ఇన్‌వాయిస్‌లు వాదికి యిచ్చి, అందుకుబదులుగా శ్రీవెంకటరమణ బాయిల్డ్ రైస్ అండ్ ఆయిల్ మిల్సు కంట్రాక్టర్స్ కంపెనీ బిక్కవోలు వారిపేర (వస్తుతము సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడుచున్న కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్, సిండికేట్ లిమిటెడ్, హోస్పేట, వారి కాకినాడ (బాంచి మీద వెంబరు 709378/తేది 13-11-63గల క్రెడిట్ అకౌంట్ పేయీ డిమాండ్ (డ్రాఫ్ట్ రు. 20,000 (రూపాయలు యిరవై వేలకు) తీసికొనిపోయి వాదిని దగా చేసినందునియు, సదరు డిమాండ్ (డ్రాఫ్ట్ మొత్తము వసూలుచేసికొనుటకు వాదియే సరియైన హక్కుదారుడని (పకటించవలసినదనియు వాదిపై దావా దాఖలు చేసియున్నాడని తెలుపడమైనది.

మూతిని సా మిల్లు, మాతిలి. } 11,000 ఘ॥అ॥ కోత కలప.
(పియంబుల్ సా మిల్లు, జయపూరు } 26,000 ఘ॥అ॥ కోత కలప.
సెంట్రల్ సా మిల్లు, జయపూరు } 5,000 ఘ॥అ॥ కోత కలప.
1,00,000 ఘ॥అ॥ గుండ్రని కలప.

ఎస్. పి. పాణి,
డివిజనల్ మేనేజరు, జయపూరు.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు సబ్ ఏజెంట్లు కావలెను.

ఊరు	జిల్లా
భీమునిపట్టణం	విశాఖపట్టణం
కొండపి	నెల్లూరు
చింతలూరిసేల	గుంటూరు

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

ఇంగ్లీషు పుస్తకములు

300 Model Letter Writer and Business correspondence Rs.2.50. A Dictionary of Idioms and Phrases Rs. 1.50 పోస్టేజీఅదనం. A S.Money&Co (A.P).24, Veeraswami Pillai St., Madras-1.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

టెండర్లు అందుకొను గడువు తేదీ పొడిగింపు నోటీసు

తిరుమలలో కాంటిన్ నిర్మాణమునకును, క్లోరోనోమ్ ప్లాంటు నష్టలియోయుటకును టెండర్లు అందుకొనుటకు నిర్ణయించబడిన ఆఖరుతేది 20-8-64 నుండి 27-8-64 వరకు పొడిగించబడినది.

టి. టి. దేవస్థానములు, తిరుపతి 17-8-64 } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వము

(ప్రకటన

ఇందుమూలమున (ప్రజలకు తెలియజేయడమేమనగా (ప్రభుత్వమునకు సంబంధించిన పనికిరాని జీపు ఏ.పి.డి. 739 ను ఫారెస్టు కన్‌సర్‌వేటర్ వారి కార్యాలయము, కర్నూలు వద్ద 28-8-1964 తేది ఉ॥ 11 గంటలకు తిరిగి అమ్మబడును. ఇతర వివరములకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, కర్నూలు వారిని సంప్రదించవచ్చును.

అహ్మద్ అబ్దుల్ అజీజ్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, కర్నూలు.

సెంట్రల్ కాలేజ్ ఆఫ్ కర్నాటక్ మ్యూజిక్

అడయార్, మద్రాస్-28.

సంగీత ఉపాధ్యాయత్వ కోర్సు

సెప్టెంబరు, 1964 నుండి సంగీత బోధనముయొక్క వివిధరీతులను తెలుపు శిక్షణ కోర్సు జరుపబడును. కోర్సు ఒక సంవత్సరపు కాలము (గ్రాడ్యుయేటు స్థాయిలో యివ్వబడును. సెంట్రల్ కాలేజ్ ఆఫ్ కర్నాటక్ మ్యూజిక్ వారిచే యివ్వబడిన సంగీత విద్వాన్ సెర్టిఫికెట్ కాని, సంగీతము నందు డిగ్రీ కాని డిప్లమో కాని కలిగిన వారు (ప్రవేశమునకు అర్హులు. తరగతులు మధ్యాహ్నం 2 గం॥ నుండి సాయంత్రము 6 గం॥లవరకు నిర్వహింపబడును. బోధింపబడు సబ్జక్టులలో చేరినవి:-

1. సంగీత బోధనకు సంబంధించినరీతులు.
2. మ్యూజికియన్‌షిప్
3. సాహిత్యగానము
4. ఉత్తమ తరగతికి చెందిన పాటలు.
5. పలువిధములైన సంగీత పరీక్షలు.
6. పాఠశాలల బృందగానము, ఆర్కెస్ట్రా, పాటలు సంగీతోత్సవములు, సంగీత (పదర్శనములు, సంగీత సమ్మేళనములు, సామూహిక సంగీత రంగముల నిర్వహణము.
7. సంగీత పరికరముల నిర్వహణము, స్వల్పమైన మరమత్తులు
8. ఆడియో-విజియల్ ఎయిడ్స్

శిక్షణ పొందువారికి కుమ్మి, కోలాటము, పిన్నూర్-కోలాటము మరియు వారి యిష్ట (ప్రకారము ఒక జంత్రవాద్యము నేర్పబడును. మరియు సంగీతనాటకములు, నాట్యనాటకములు మరియు భరతనాట్యము, కథాకాలక్షేపములలో (ప్రాథమిక సూత్రములు కూడ బోధింపబడును సంగీత (ప్రాముఖ్యము గల స్థలములను దర్శించుటకు విద్యార్థులకు ఏర్పాట్లు చేయబడును. బోధనాభాష, ఇంగ్లీషు. అవసరమైనచో తెలుగు తమిళము, కన్నడము. మళయాళములలోకూడ బోధి పబడును. ఈ కోర్సుకు ట్యూషను ఫీజు వసూలుచేయబడదు. కొద్దిమంది విద్యార్థినులకు మాత్రము హాస్టలు వసతి కల్పించబడును.

దరఖాస్తులు (ప్రిన్సిపాల్, సెంట్రల్ కాలేజ్ ఆఫ్ కర్నాటక్ మ్యూజిక్, మద్రాసు-28 వారికి 31-8-1964 తేదినగాని అంతకుముందుగా కాని చేరవలయును.

ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వము - చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ స్టేటు పోర్టు ఆఫీసరు, కాకినాడ వారిచే 31-8-1964 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు ఈ దిగువ నుదహరించిన పనుల నిమిత్తము తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుపైని ఖరీదును అమ్మబడు పన్నులోనూ చెల్లించి 14-8-1964 నుండి 29-8-1964 వ తేదీ వరకు ఆఫీసు పనిచేయు కాలములో స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడ వారినుండి పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు స్వభావము	టెండరు డాక్యుమెంట్లు ఒక సెట్టు ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్
1.	కాకినాడ రేవులో ఎస్సీ గొడౌనులు (పోర్టు గొడౌనులు) పైప్పులు రిపేరు చేయుట.	K 2 పీస్ వర్క్	రు. పై 10-20	రు. 1,175/-
2	కాకినాడ రేవులో లంచ్ రూము పై అంతస్థు కట్టుట.	- do -	6-12	240/-

స్టేటు పోర్టు ఆఫీసరు ఆంధ్రప్రదేశ్, కాకినాడ.



విశాల కలకత్తా ఆంధ్ర సమితికి (ప్రారంభోత్సవంచేస్తూ (పసంగిస్తున్న కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు.

క్రీడారంగం

ఇంగ్లండుతో టెస్ట్ పోటీలలో ఆస్ట్రేలియా అంతిమ విజయం

చివరి టెస్ట్ "డ్రా": అన్ని పోటీలసమీక్ష

లండన్, ఆగస్టు 18: ఇంగ్లండు-ఆస్ట్రేలియా ఐదవ (చివరి) క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు చివరి రోజున - వర్షం మూలాన ఆట కొనసాగలేదు. మ్యాచి "డ్రా" అయినట్లు (ప్రకటించారు. మొత్తం ఐదు టెస్ట్‌పోటీలలో ఒకటి ఆస్ట్రేలియా గెలుచుకోగా నాలుగు "డ్రా" అయినవి. ఈ విధంగా ఈ పోటీ పరంపరలో ఆస్ట్రేలియాను అంతిమ విజయం లభించింది. 'యాషెస్' కూడా నిలుపుకొన్నది.

నాలుగు గంటలసేపు కొండపోతగా వర్షం పడినందున ఓవల్ ఆటస్థలం గేట్లు నేడు తెరుచుకోలేదు. మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు మ్యాచి "డ్రా" గా సమాప్తమైనట్లు (ప్రకటించారు.

ఐదవటెస్ట్ స్కోరు సంగ్రహ స్వరూపమిది:

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్-182 [బారింగ్టన్ 47, పాకే 47 పరుగులకు ఆరు వికెట్లు.]

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్-379 [లారీ 94, టూమన్ 87 పరుగులకు నాలుగు వికెట్లు.]

ఇంగ్లండు: రెండవ ఇన్నింగ్స్-నాలుగు వికెట్లకు 381. [బాయ్‌కాట్-113, కౌడ్రే-బెట్ కాలేదు-93, మెకెంజీ 112 పరుగులకు మూడు వికెట్లు.]

ఐదు టెస్ట్ పోటీలలో ఘనమైన క్రికెట్ ఆట మ్చగ్యం. మూడు మ్యాచీలకు వర్షదోషం తగిలింది. కీడ్స్ (మూడవ) టెస్ట్ మాత్రం రక్తిగా సాగింది. ఆస్ట్రేలియా ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది.

అన్ని మ్యాచీలలోను అతి జాగ్రత్త, తమకు ఓటమి భయపడి చడానికి తహతహ (పముఖంగా కానవచ్చినవి. ఉభయపక్షాలలో గట్టి బ్యాట్స్‌మెన్ వున్నారు. బవులింగ్‌మటుకు పటిష్ఠంగా లేదు. చెప్పదగిన ఫాస్ట్ బవులర్ ఏ జట్టులోనూ లేరనే చెప్పాలి.

కీడ్స్‌లో ఆస్ట్రేలియన్ పీటర్ బర్జ్ 160 పరుగులు చెయ్యడం విశేషం. ఆస్ట్రేలియా గెలువునకు అది దోహదమిచ్చింది.

ఆస్ట్రేలియా ఫాస్ట్ బవులర్ గ్రాహం మెకెంజీ మొత్తం 29 వికెట్లు నష్టపరచి బెస్ట్ బవులర్ అయినారు.

ఇంగ్లండుకు కొత్త (ప్రారంభపు బ్యాట్స్‌మన్ బాయ్‌కాట్ అభినారు. ఆయన పాల్గొన్న మొదటి టెస్ట్ పోటీలోనే సెంచరీ కొట్టారు. అయితే ఇంగ్లండు బవులింగే సంతృప్తికరంగా లేదు.

(ఫెడ్స్ టూమన్ 300 టెస్ట్ వికెట్ పరిధి దాటారు. అయితే ఆయనకన్న అయిపోయి నట్లు. మళ్ళీ అంతటివారు ఇంతలో కనిపించేటట్టు లేరు.

అంతరసంఘ క్రికెట్: కేరళజట్టు (ప్రకటన

ఎర్నాకులం, ఆగస్టు 17: ఆగస్టు 22, 23, 24 తేదీలలో కన్నూర్ వద్ద జరుగనున్న అంతరసంఘ క్రికెట్ టూర్నమెంటులో ఆంధ్రతో ఆడనున్న కేరళజట్టును రాత్రి యిక్కడ (ప్రకటించారు.

ఆటగాళ్లు: ఎమ్. పాల్ జోసెఫ్ (కెప్టెన్), పి. ఎమ్. అశోక్ (వైస్ కెప్టెన్), ఎం. రామ్ గోపాల్ (వికెట్ కీపర్) కె. పి. అబ్దుల్ వాహేజ్, ఎస్. బాస్కర్, కె. ఎస్. గోపీనాథ్, వి. వణికంటకురు ప్, మూర్తి, ఎమ్. ముత్తి, పిమ్. రాధాకృష్ణన్, రవీంద్రన్ దాస్, డి. ఏ. ఎమ్. తర్మ హెచ్. వాసుదేవన్, వి. విశ్వనాథ్.

స్టాండ్‌బైలు: కె. సోమసుందరశెట్టి, టి. రవీంద్రనాథ్.

ఒలింపిక్ హాకీ బిరుదు

చరణ్‌జిత్ దృఢ విశ్వాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: "గొప్ప ఆశాభావంతో టోక్యో వెళ్తున్నాము" స్వర్ణపతకాన్ని తిరిగి సాధించటానికి శాయశక్తులా కృషిచేస్తాము. అని భారత ఒలింపిక్ హాకీజట్టు నాయకుడు చరణ్‌జిత్‌సింగ్. యిక్కడ ఒక గోష్ఠిలో పేర్కొన్నారు.

భారతజట్టు మేనేజర్ శ్రీ వి. ఎస్. మహాజన్, భారత హాకీసమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశ్వపీకుమార్‌లు గూడా భారతజట్టు శక్తిసామర్థ్యాలపట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

అఖిలభారత ఈతపోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: భారతజాతీయ సోర్ట్స్‌క్లబ్ అఖిలభారత ఇన్విటేషన్ ఈత పోటీలను ఆగస్టు 29, 30 తేదీలలో ఏర్పాటు చేస్తున్నది. ఈ పోటీలక్లబ్ ఈతకొలను వద్ద జరుగుతాయి.

దక్షిణాఫ్రికా బహిష్కారం

అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం చర్య

లాసాన్ (స్విట్జర్లాండు), ఆగస్టు 18: క్రీడారంగంలో జాతి వివక్షతను స్వప్తిచెప్పిన కారణంగా దక్షిణాఫ్రికాను టోకియోలో జరిగే 18 వ ఒలింపిక్ క్రీడోత్సవంలో పాల్గొనకుండా బహిష్కరించడమైనదని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నేడిక్కడ సాధికారంగా (ప్రకటించింది.

కొస్టారికాకూడా దరఖాస్తు పెట్టుకొనడంతో టోకియో పోటీలకు మొత్తం 94 దేశాలు ఎంట్రీలు పంపినట్లయింది.

ఆంధ్ర జూనియర్ క్రికెట్ జట్టు (ప్రకటన

ఆగస్టు 22 నుంచి కేరళతో పోటీ

విజయవాడ, ఆగస్టు 18: కేరళ క్రికెట్ అసోసియేషన్ జూనియర్‌జట్టుతో ఆంధ్ర జూనియర్ జట్టును ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నేడు (ప్రకటించింది.

ఈ పోటీ ఆగస్టు 22 న కన్నూర్‌వద్ద (ప్రారంభం అవుతుంది. ఆంధ్రజట్టు నేడు గుంటూరుకు బయలుదేరుతున్నది. ఆంధ్ర జట్టు ఆటగాళ్ళు: కె. (ప్రభాకర్‌రెడ్డి (కెప్టెన్), యు. వెంకటరావు (వైస్‌కెప్టెన్), ఇబ్రాహీమ్, ఆర్. కె. (ప్రసాద్, పి. సత్య (ప్రసాద్, పి. రామ్‌(ప్రసాద్, జానీ కుస్సన్, ఆర్. ఎమ్. వి. నరసింహారావు, కె. రామచంద్రరావు, టి. వి. రమణ, వై. నారాయణరావు. 12 వ వ్యక్తి: వై. రామ్‌బాబు. రిజర్వులు: సుబ్బారావు, కె. సోమసుందరశెట్టి, టి. ఎస్. ఆర్. మూర్తి, పి. ఆర్. నారాయణస్వామి.

లయోలా కళాశాల ఆటల పోటీలు

మద్రాసు, ఆగస్టు 19: మద్రాసు లయోలా కళాశాల నేటినుండి బెర్డ్మింటోర్న మెంటులకు నిర్వహిస్తున్నది. చెట్టినాడ్ కప్‌కై జరిగే బాట్ బాడ్మింటన్ పోటీలకు 19 ఎంట్రీలు వచ్చినవి. నిరుడి కప్‌ను గెలుచుకొన్న తిరుచి జమాల్‌మహమ్మద్ కాలేజి, ద్వితీయస్థానం పొందిన కాకినాడ పెడికల్ కాలేజి (ప్రథమ, ద్వితీయ స్థానాలకు సీడ్ చెయ్యబడినవి.

టెన్నిస్, టేబుల్ టెన్నిస్, చదరంగం మొదలైనవాటిలో కూడా పోటీలు జరగగలవు.

మదరాసు వార్తలు

దొంగను పట్టుడంలో సినిమా (ప్రేక్షకుల సాహసం

మద్రాస్, ఆగస్టు 18: సినిమానుండి ఇద్దరు మిత్రులు తిరిగి వెడులూవుండగా కొత్త దాకలేసు. దేశింగనగర్‌లోని ఒక ఇంటి నుండి శబ్దము వినబడింది. వారువేగిరిద్దరు ఆ ఇంట్లో (ప్రవేశించడానికి అక్కడవారికి ఒక డొంగ (పత్యక్షమయ్యాడు. ఇంటిజన్నలోంచి (ప్రవేశించిన ఈ ఆగంతుని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇంటివారు ఏదో పుత్సవం సందర్భమున పెద్దపేరం వెళ్ళినట్లు తెలిసింది.

బర్మానుంచి 5 వ జట్టు కాందిశీకుల రాక

మద్రాస్, ఆగస్టు 18: అయిదవ జట్టు కాందిశీకులు 1300 మంది నేడు ఎస్. ఎస్. ఇస్మాయిలియా ఇక్కడికి చేరారు. వీరిలో 4 గురు పెద్దలు 7 గురు పిల్లలను ఆంధ్రప్రదేశ్‌కు పంపుతారు. 14 మంది కేరళకు 3 గురు ఉత్తరప్రదేశ్‌కు, 3 గురు పుదుచ్చేరికి చెందినవారు వున్నారు. 800 మందిని (ప్రత్యేక రైలులో తిరుచి శిబిరానికి పంపుతున్నారు.

గోధుమల సరఫరా

వారానికి మనిషికి ఒక కిలో

మద్రాస్, ఆగస్టు 18: గోధుమ పదార్థాలను మనిషికి వారానికి ఒక కిలోచొప్పున సరఫరా చేయనున్నట్లు మద్రాస్ కలెక్టరు పుత్తర్వుద్వారా తెలుస్తున్నది.

మద్రాస్‌లో వర్షం

మద్రాస్, ఆగస్టు 19: రాత్రి 2 గంటలనుండి ఒక అరగంటసేపు నగరంలో మంచిపర్షం పడింది. ఆ తరువాతకూడా ఆకాశం మేఘావృతముగా వుండి సన్నజల్లు పడుతూనేవుంది.

ఆహార పరిస్థితిపై కార్పొరేషన్ చర్చ

తీర్మానం రచనకు ఉపసంఘం

హైదరాబాద్, ఆగస్టు 18: జంట నగరాలలో ఆహార పరిస్థితి గూర్చి ఆగస్టు 21 న జరిగే కార్పొరేషన్ అవసర సమావేశములో (ప్రతిపాదించవలసిన తీర్మానము ముసాయిదాను తయారు చేయడానికిగాన మునిసిపల్ కాంగ్రెసుపార్టీ ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. మేయర్ (శ్రీ శ్యామారావు) స్థాయి సంఘం అధ్యక్షుడు (శ్రీ రాంరావు డోకే, పార్టీ నాయకులు (శ్రీ కె. నరసింహారావు డోకే, పార్టీ నాయకులు (శ్రీ కె. నరసింహారావు, నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

శ్రీయుతులు కె. వి. నరసింహారావు, జగ్‌జీవన్ పర్వత్ జైస్వాల్, టి. గోవింద సింగ్, వై. వెంకయ్య, సయ్యద్ రహమత్ అలీ, రాంరావుడోకే, రామస్వామి, యం. రామచంద్రయ్య, (శీమతి కుముద్‌నాయక్ తదితరులు కట్టిస్తున్న ఆహార పరిస్థితిపై మాట్లాడారు.

ఈ విషయమై (ప్రతిపక్ష మునుండి ఒక తీర్మానము ఉస్మానియా వారితో సంప్రదించి (ప్రతిపక్ష వాయకులతో కూడా సంప్రదించి అందరికీ అంగీకారయోగ్యమైన తీర్మానమును రూపొందిస్తే మంచిదని శ్రీ టి. గోవింద సింగ్ సూచించినట్లు తెలుస్తున్నది. (ప్రతిపక్ష సభ్యులు 24 గురు ఏర్పరిచిన తీర్మానములో సవరణలకు వీలు ఉన్నదేమో పరిశీలించడానికి ఒక సంఘాన్ని శ్రీ రాంరావుడోకే సూచించారు. శ్రీ ఎర్రం సత్యనారాయణ ఆహార పరిస్థితిని, (ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇప్పుడున్న చౌక దుకాణాలు వాలవని ఆయన అన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ:—

ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 17: 1964 జూలైలో జరిపిన ఫైనల్ ఎం.బి.బి.ఎస్. పరీక్షలో క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఎం. బి. బి. ఎస్. (ఫైనల్)

(ప్రథమ: శేషి: లేరు.
ద్వితీయ: శేషి: లేరు.
పార్టు—1 అప్పనూలజి, ఇ.ఎన్.టి.డిసీజెస్: 5 మాత్రం.

పార్టు II

(ప్రెసెంటిస్ సోషల్ మెడిసిన్: 5 6 7 మరియు 8.
మెడిసిన్: 2 మరియు 4.
సర్జరీ: 3 6 9 మరియు 10.
ఒబ్‌స్టెట్రిక్స్, గైనెకాలజీ: 7 11 మరియు 12.

సంస్కృతప్రవేశ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 17: 1964 మేలో విద్యాశాఖవారు జరిపిన సంస్కృత (ప్రవేశ పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. విద్యాప్రవీణ, భాషాప్రవీణ పరీక్షలకు కూర్చునేందుకు వీరు అర్హులు. ఈ పరీక్షలకు కూర్చునేందుకు రీలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రాచ్య భాషాధ్యయన కోర్సులలో (ప్రవేశానికి వీరు అర్హులు.

—:విద్యాప్రవీణ:—

సాహిత్య: 1 2 6 8 9 10 13 14 20 21 22 26 మరియు 31
వ్యాకరణ: 12 మాత్రం.
న్యాయ: లేరు.
వేదాంత: 2 మాత్రం.
జ్యోతిష: లేరు.
ఆయుర్వేద: లేరు.
మీమాంస: 2 మాత్రం.

—:భాషాప్రవీణ:—

తెలుగు: 1 2 4 6 8 9 13 14 16 21 22 26 27 29 31 మరియు 32.

కమ్యూనిస్టుల ఆందోళన దేశానికి హానికరం

శ్రీ పెమ్మరాజు వెంకటరావు హెచ్చరిక

విజయవాడ

('ఆంధ్రపత్రిక' (పతినిధి)

విజయవాడ, ఆగస్టు 17: బయటి శక్తులు (ప్రమాదం దేశానికి ఇంకా పొంచిఉన్న సమయంలో, కొన్ని పార్టీలు— ముఖ్యంగా కమ్యూనిస్టులు— దేశంలో ఏదో ఒకచోట ఆందోళనలను, అలజడిని తేవడమే పనిగా పెట్టుకున్నారనీ, ఏకీభవించలేని ఏకీభవించడానికి ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలనీ (ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు హెచ్చరించారు.

శ్రీ వెంకటరావు మొన్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అయ్యదేవర కాళేశ్వరరావు భవనంవారు ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు (ప్రజాక్షేత్రంలో వ్యవహరించవలసిన అవశ్యకతను, నిర్మాణ కార్యక్రమాన్ని గురించి ఆయన వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవ (ప్రాముఖ్యతను జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు (శీ మరుపిల్ల చిట్టి వివరించారు. (శీ రాంజీ సూర్యనారాయణ వందనసమర్పణ చేశారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా నేడు పట్టణంలో అనేక చోట్ల ఉత్సవాలు జరిగాయి. పట్టణ కాంగ్రెసు కార్యాలయంపై అధ్యక్షుడు శ్రీ జి.ఎస్.రాజు పతాకాన్ని ఎగురవేసి, జాతీయ పతాకను కాపాడుకొనడంలో ఎంతటిత్యాగానికైనా సిద్ధంకావాలని అన్నారు. వివిధ మండల కాంగ్రెసు కార్యాలయాలపై ఆయా సంఘాధ్యక్షులు జండాలను ఎగురవేశారు.

పట్టణంలోని (ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జండాను ఆవిష్కరించారు.

(ప్రభుత్వ ఎస్.ఆర్.ఆర్.సి.వి.ఆర్. కళాశాలపై (ప్రిన్సిపాల్ (శీ ఎస్.నామారావు జండాను ఎగురవేసి, (క్రమశిక్షణ ఆవశ్యకతను జండాను ఎగురవేసి, కమశిక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజు, శాసన సభ్యుడు శ్రీ టి.వి.ఎస్.బాలపతిరావు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం.ఎ. బుద్దూస్ పట్టణంలోని అనేక (ప్రాంతాలలో జండాలను ఎగురవేశారు.

పోలీసులు కాంగ్రెసు కార్యకర్తల సహకారంతో, ఆంజనేయులుపేటలో బాగుగా ధరతిలో సేవాదళం, లక్ష్మీరాయణ, గణేష్ బాలబక్త సమాజంవారు ఏర్పాటుచేసిన సభలోను (శీ చిట్టి, (శీ పాతర చిట్టి, (శీ పెమ్మరాజు వెంకట్రావులు, (పభృతులు మాట్లాడారు. (ప్రజా పరిషత్తులు ఆయుష్మంతులుగా అమరులవాలని (శీ చిట్టి కోరారు.

(శీమతి పురుషిత్త భువనాంబ, (శీమతి పాతర అచ్చాయమ్మ, (శీయుతులు పెమ్మరాజు వెంకట్రావయ్య, శిభాబత్తుల వెంకటేశ్వర్లు, పూచేటి రామమోహనరావు, చింత సర్వారావు, యర్లపాటి హనుమంతరావు, (గంధి కృష్ణస్వామి, అమరావాల శిట్టి శ్రీరాములు, డాక్టర్ ఎస్.నరసింహారావు, మిద్దె రామకృష్ణరావు, సయ్యద్ హారుద్దీన్, గజ్జంజోలనాథ్, పైడిపాటి అప్పలస్వామి, రాంపిల్ల సయ్యద్ అప్పల స్వామి ముస్తగువారు వివిధ (పదేశాలలోను జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

ఛైర్మన్ నాయకత్వాన ఊరేగింపు

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం.ఎ.బుద్దూస్ నాయకత్వాన సాయంకాలం నెహ్రూ చిత్రపటంతో పెద్ద పూరేగింపు జరిగింది. దీనిలో వేలాదిమంది పాల్గొని, జయ జయధ్వానాలుచేశారు. పట్టణంలోని (ప్రధాన వీధులద్వారా ఈ పూరేగింపు మూడు గంటలపైగా జరిగింది.

అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ చంపతిరావు (ప్రభృతులు మాట్లాడారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 19: (శీ కొత్తూరు పీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్ల జొన్నలు	70/75
12. చాస్తి జొన్నలు	60/64
13. పచ్చ జొన్న

'అక్రమ నిల్వలకు పిరుగుడు చౌకడిపోలే'

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పథకం

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చర్చ: సదాచార సమితిపై, కామరాజ్ పథకంపై విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18:

నేడిచ్చట జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆహారధాన్యాల అక్రమనిల్వను అరికట్టే నిమిత్తం చౌకదుకాణాలు ప్రారంభించేందుకు కేంద్రఆహారశాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అందజేసిన నివేదికపై చర్చ జరిగింది.

కేంద్రప్రభుత్వ మంత్రికాని, రాష్ట్రమంత్రికాని తనకు తానై సదాచారసమితి, భారత్ సేవక్ సమాజ్ వంటి సంస్థలు నెలకొల్పడంలోకల ఔచిత్యంగురించికూడా కార్యవర్గం కొంత తడవు చర్చించింది.

ఎడుగంటలసేపుసమావేశం జరుగగా దేశంలో ఆహార పరిస్థితిపై చర్చకే ఎక్కువ కాలాన్ని కార్యవర్గం వెచ్చించింది.

సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రులందరూ చర్చలలో పాల్గొన్నారు. శ్రీ బిజేన్ మిశ్రా శ్రీమతి మనేత కృపలానీ సమావేశానికి హాజరుకాలేదు.

ఆహార పరిస్థితిపైన, ధరలపైన సదీర్ఘ చర్చలు జరిగినవికాని పూర్తికాలేదు. ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారికూడా చర్చలలో పాల్గొన్నారు. బహుశా బుధవారంనాటి సమావేశంలో తీర్మానం ఆమోదించబడలేదు.

ఈ మాసాంతంలో అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రత్యేక సమావేశంలో అనధికార తీర్మానాలు కొన్ని చర్చకు రాగలవు. వాటిమీద పరిశీలనదగు అధికారపైఖరి గురించి నేడు సమావేశంలో చర్చ జరిగింది.

ఇటీవల భోపాల్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశంలో కాస్త కాంగ్రెస్ నియమావళి అనుసరించి కొన్ని నిబంధనలు రూపొందించబడినవి. వాటిని నేటి సమావేశంలో ఆమోదించారు.

సంయుక్త సదాచార సమితి నిర్వహణపై చర్చకు శ్రీ అతుల్యఘోష్ యత్నించారు కాని సంతానం కమిటీ రిపోర్టుపై చర్చ సమయంలో ఆ విషయాన్ని చర్చించేందుకు సభ్యులు నిర్ణయించారు. ముందు జరిగే కేంద్ర పార్లమెంటరీ బోర్డు ప్రత్యేక సమావేశంలో అనితిపై సంతానం కమిటీ అందజేసిన నివేదికపై చర్చ జరుగుతుంది.

దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తన ప్రసంగంలో సదాచార సమితి గురించి ప్రస్తావించి అనితి నిర్మూలనలో ప్రజలకు సహాయపడడమే ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వానికి, పార్టీకి సంబంధంలేని ఆ సంస్థను నెలకొల్పడం జరిగిందని వివరించినట్లు తెలుస్తున్నది. నిర్మాణం విషయంలో మంత్రివర్గంతోకాని, కాంగ్రెసు అధిష్ఠానవర్గంతోకాని తాను సంప్రతించక పోయినప్పటికీ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆశీస్సులు వున్నవని మాత్రం గట్టిగా చెప్పగలనన్నారట.

సదాచార సమితి విధి స్వరూపాలను కొందరు సభ్యులు విమర్శించినట్లు తెలుస్తున్నది.

ఒక్క ఆహారపరిస్థితిపైనే దాదాపు నాలుగు గంటలసేపు చర్చ జరిగింది. కార్యవర్గ సభ్యులకు కేంద్ర ఆహారమంత్రి అందజేసిన వివేదిక (నోట్) చర్చకు ప్రాతిపదిక.

అయన అందులో రాష్ట్రాల వారీ ఆహార స్థితిని వివరించి దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం వెంటనే తలపెట్టిన చర్యలను ఉదహరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు తమ తమ ప్రాంతాలలో ఆహారధాన్యాల విస్తీర్ణ పరిస్థితిని, ధరలధోరణిని వివరించినట్లు తెలుస్తోంది.

నేడు చర్చించిన అవధికార తీర్మానాలలో ఒకటి 'కామరాజ్ పథకాన్ని' కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపసంహరించుకోవాలనేది. సభ్యులు మొక్కవోని ఉత్తమలక్ష్యాలు నెరవేరేందుకు సభకాన్నే ఉపసంహరించుకోవాలన్నారు.

కామరాజ్ పథకం అమలుగురించి అఖిలభారత కాంగ్రెస్‌సంఘం స్వేచ్ఛగా, దాపరికం లేకుండా చర్చించేందుకు కార్యవర్గం ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు కాని పథకాన్ని వదులుకోవాలనే ఆలోచనను మాత్రం వ్యతిరేకించింది,

ఇకర సాలుసరి ఆదాయం 600 రూపాయలు, అంతకుపైబడి వున్న యాక్టివ్ సభ్యులందరూ తమ ఆదాయం నూటికి ఒక్క రూపాయి పార్టీ ఎన్నికలనిధికి విరాళంగా ఇవ్వాలనీ సభవారు నిర్ణయించారు. కొత్త నియమావళి ఇంద పై ముఖ్య నిబంధన రచించబడింది.

శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ ఫఖ్రుద్దీన్ అహమ్మద్ తప్ప తక్కిన కార్యవర్గసభ్యులందరూ—ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోసహా అందరూ—నేటిసభకు హాజరైనారు.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు బుధవారం సాయంకాలమే సమావేశమౌతుంది.

17 వ సవరణ చట్టంపై రెండు పిటీషన్లు

విచారణకు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: 1964, రాజ్యాంగం 17 వ (సవరణ) చట్టం చెల్లనేరదని సవాలుచేస్తూ ఇద్దరు దాఖలుచేసిన రెండు దరఖాస్తులను విచారించడానికి నేడు సుప్రీంకోర్టు అంగీకరించింది.

ఈ పిటీషన్లను శ్రీ ఆర్. కృష్ణస్వామి గౌండర్ శ్రీ ఎస్. రాజగోపాలన్ దాఖలు చేశారు. 17 వ సవరణ సుప్రీంకోర్టుతో సహా అన్నికోర్టులపై దెబ్బతీస్తున్నదని, భూమి, వ్యవసాయానికి సంబంధించిన అంశంపై శాసనాలు చేసేహక్కు రాష్ట్ర శాసనసభకు లేకుండా చేస్తున్నదని వారు ఆరోపించారు.

70 కోట్ల పొదుపుకు తగు నిర్ణయాలు

శాఖలకు అప్పగింత

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో మొత్తం రు 70 కోట్లను పొదుపుచేయటానికి ఏ ప్రాజెక్టులో పొదుపు చేయగలరో లేక ఏ ప్రాజెక్టులను వాయిదా వేయవచ్చునో నిర్ణయించుకోవటం వివిధ మంత్రిత్వశాఖలకు వదిలివేయబడినట్లు తెలుస్తున్నది.

కోతలు విధించటంలో, ప్రాజెక్టులను వాయిదావేయటంలో మంత్రిత్వశాఖలు త్వరలో ఉత్పత్తిని ప్రారంభించేవి, సరుకులకు, విద్యుత్, రవాణా సౌకర్యాలకు సాయపడేవి అయిన ప్రాజెక్టులకు ఎటువంటి విఘాతం కలుగకుండా చూసుకోవాలి.

వివరాలను రచించిన తర్వాత మంత్రిత్వశాఖలు ఆర్థిక మంత్రిత్వశాఖతో వేర్వేరుగా చర్చలు జరుపుతాయి.

మద్రాస్‌లో ఆంధ్ర బియ్యం ధరలు

కొద్దిగా హెచ్చింపు

మద్రాస్, ఆగస్టు 18: మద్రాస్ రాష్ట్రంలోని విక్రయించే కొన్నిరకాల ఆంధ్ర బియ్యానికి నిర్ణయించిన ధరలను మద్రాస్ ప్రభుత్వము కొద్దిగా హెచ్చించింది. ఈ కొత్త ధరలను అసాధారణ గెజెట్‌లో ప్రకటించారు.

ఈ ప్రకటన సమసరించి మద్రాస్, వెంగల్పట్, దక్షిణ ఆర్కాట్, ఉత్తర ఆర్కాట్ లంజావూరు, చిదంబరాపల్లి సేలంజిల్లాలో మొలకొలుకుల టోకుధరను క్వింటాల్ రు. 81.62 నుండి రు. 82.50 కు హెచ్చించారు. చిల్లరగ గరిష్టధర క్వింటాల్ రు. 84.98 లు లేదా కిలోగ్రాం 85 పైసలుగ నిర్ణయించారు. ఇందకుముందు క్వింటాల్ రు 84.07 లు లేదా కిలోగ్రాం 84 పైసలు వుండేది.

పై జిల్లాల్లో అక్కుళ్లు, కరుబురు సన్నం రకాలకు ధరను క్వింటాల్ రు. 67.84 నుండి రు 68.10 లకు, చిల్లర ధరను రు 69.88 నుండి రు 70,14 లకు హెచ్చించారు. అయితే ఈ రకరాలకు చిల్లరగా కిలోగ్రాం ధరలో ఏమీ మార్పులేదు. కిలో 70 పైసలుగానే వుంది.

మధుర, రామనాథపురం, తిరునల్వేలి, కన్యాకుమారి, కోయంబత్తూరు, నీలగిరిలో కొత్తధరలు ఈ విధంగా వున్నాయి. పాత ధరలు బ్రాకెట్లలో ఇవ్వబడినవి. మొలకొలుకులుటోకుధర రు 83.27 (రు 82.39) చిల్లర రు 85.76 (రు 84.86) కిలోగ్రాం 86 పైసలు (85పైసలు).అక్కుళ్లు కరుబురు సన్నాలు: టోకుధర రు 68.60 (రు 68.48) చిల్లరధర రు 70.66 (రు 70.5[illegible]) లేదా కిలో 71 పైసలు.

మద్రాస్ గ్రూపు జిల్లాలో ఆంధ్రా ముతక బియ్యం ధరలు: కెసరి ఎరుపు, ఇతర ఎర్ర రకాలు: టోకు ధర రు 64.85, చిల్లర ధర రు 66.80 లేదా కిలో 67 పైసలు, కెసరి తెలుపు, బసంగి, నెం 19, రికలు: టోకు ధర రు 66.44 లు, చిల్లరధర రు 68.42 లేదా కిలో ధర 68 పైసలు, కనుము, రసీలు, పాలసన్నాలు: టోకు రు 67,13, చిల్లర ధర రు 69.14 లేదా కిలో 70 పైసలు, దాలవా మొలకొలుకులు: టోకు ధర రు 67.66, చిల్లర ధర రు 69.69, కిలోగ్రాం 70 పైసలు.

ముతకరకాలకు హెచ్చింపు టోకు వ్యాపారంలో క్వింటాల్‌కు రు 1.25 లు, చిల్లర విక్రయాలలో క్వింటాల్‌కు రు 1.28 లు లేదా కిలోగ్రాంకు ఒకపైసాగా వుంది.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశం

నవంబరు 7 మొదలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: అఖిలభారత కాంగ్రెస్‌సంఘం సమావేశం నవంబరు 7, 8, 9 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుంది.

బహుశా ఇది గుంటూరులో జరగవచ్చు.

కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఈ తేదీలను నిర్ణయించింది.

పంచదారపై కంట్రోలు పోవాలి

పరిస్థితి చక్కబడటానికి వర్తకుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18: పంచదార విషయంలో ప్రస్తుత అవస్థలు తొలగాలంటే కంట్రోలును క్రమంగా తొలగించటమే మార్గమని ఈమధ్య ఇక్కడ జరిగిన పంచదార వర్తకసంఘ ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి దేశం అంతటినుంచీప్రతినిధులు వచ్చారు.

గత సంవత్సరం ఏప్రిల్‌లో పెట్టిన కంట్రోలువల్ల వాడకందారుకు లాభంగానీ, ఉత్పత్తి పెరగటంగానీ జరగలేదని ఈ సమావేశంవారు అభిప్రాయపడ్డారు.

పంచదారఉత్పత్తి, పంపిణీ, ధరలనిర్ణయం గురించి పరిశీలించేందుకు సంఘాన్ని నియమించటాన్ని వీరు హర్షించారు. ఆ సంఘానికి సమష్టిగా ఒక మెమొరాండంను సమర్పించారు:

లండన్, ఆగస్టు 18: సిక్కిం మహారాజు, మహారాణి నేడు 6 నెలల తరువాత బిడ్డలోనూ లండన్ చేరుకున్నారు.

గురువారంనాడు వీరు అమెరికాకు బయలుదేరి పోతారు.

ధరల సమస్యపై ఎస్.ఎస్.పి. ప్రత్యేక ఆందోళన

ఇతర ప్రతిపక్షాలతో చేతులు కలుపరాదని పార్టీ జాతీయ తాత్కాలిక సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఆహార పదార్థాల అధిక ధరలకు వ్యతిరేకంగా ఆందోళన జరపటంలో ఇతర ప్రతిపక్షాలతో చేతులు కలుపరాదని సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ తాత్కాలిక సంఘం నిశ్చయించింది

ఈ సంఘం నేటికిదయం ఆమోదించిన సమిష్టి అభిప్రాయం, సమైక్య ప్రతిఘటన ప్రతిపాదన సంగతే ప్రస్తావించలేదని తెలిసింది. ఆ ప్రతిపాదనపై నిన్న మొన్న మొత్తం 19 గంటలపాటు తీవ్రమైన వాద ప్రతివాదనలు జరిగాయి.

"సమిష్టి అభిప్రాయం"లో, సమైక్య ప్రతిఘటనకు సంబంధించిన ప్రస్తావన లన్నీ మినహాయించేందుకు, సంయుక్త సోషలిస్టు పార్టీ ఒంటరిగా ఆందోళన జరపాలని పేర్కొనేందుకు, తాత్కాలిక సంఘంలో వివిధ వైఖరులను వ్యక్తంచేసిన ఉభయ పక్షాలవారు అంగీకరించారని పార్టీ ప్రతినిధులకు చెప్పారు.

గతరాత్రి చర్చలు ప్రతిష్టంభన పాలై సప్పుడు నియమించబడిన త్రిసభ్య సంఘం సమిష్టి అభిప్రాయం ముసాయిదా రూపొందించింది. ఈ ముసాయిదాను కొన్ని వివరణలతో నేటి ఉదయం అదనంగాజరిగిన తాత్కాలిక సంఘ సమావేశం ఆమోదించింది. సమావేశం అసలు నిన్నరాత్రే వాయిదా పడవలసింది,

సంయుక్త సోషలిస్టు పార్టీలో, ఫార్వర్డ్ బ్లాక్ విలీనం చెందేసమస్యపై ఫార్వర్డ్ బ్లాక్ "సమాలోచనల సంఘం"లో మంతనాలు జరిపేమిత్రం కార్యవర్గ సభ్యులకు అవకాశ మిచ్చేందుకు తాత్కాలిక సంఘం మధ్యాహ్నానికి పూర్వం విరామం తీసుకుంది

కొత్త ఎన్నికలు జరగాలి

దేశంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోయారుగనుక. కొత్త ఎన్నికలు జరపాలని సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయసంఘం కోరింది. ప్రభుత్వ ఆహార విధానం విఫలమైందనీ చైనా దురాక్రమణను ప్రభుత్వం రహితం చేయలేకపోయిందనీ, అందువల్ల 19626 ప్రజలు అప్పగించిన బాధ్యతను ఏ విధంగా ప్రభుత్వం పాలించలేకపోయింది గనుక, తిరిగి ప్రజల అభిప్రాయం తెలుసుకోవలసి వున్నదని. అందుకుగాను కొత్త ఎన్నికలు జరగాలని ఈ జాతీయసంఘం తీర్మానించింది.

ఈ కొత్త ఎన్నికలు జరిపించేట్లు ప్రజల చేత ఆందోళన చేయించవలసిందిగా ఈసంఘం తన కేంద్ర కార్యక్రమాన్ని ఆదేశించింది.

"ధరలు కార్యక్రమానికి సంబంధించి ఈ జాతీయ సంఘం నాల్గు అంశాల కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇందులో ఇతర ప్రతిపక్షాలతో కలిసి ఆహారధాన్యాల ధరలకు వ్యతిరేకంగా సమష్టి ఉద్యమం నడిపించడం విషయమై ఈ తీర్మానం మౌనంగా వుండిపోయింది. దీనిబట్టి "సమిష్టి ఉద్యమం" అనే ఆలోచనను ఈ సంఘం తిరస్కరించినట్లే పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఈ తీర్మానంలో సెప్టెంబరు 25 న "అఖిలభారత హర్తాల్" జరపాలనిపేర్కొనబడింది. ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ "హర్తాల్" కు "సార్వత్రికమైన సెమ్మెకు" వున్నతేడాను గమనించవలసిందిగా శ్రీజాపిన్ పత్రికా విలేఖరులను కోరారు.

కాంగోలో సమితి ఉద్యోగుల హత్య

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 18: కాంగోలోని ఒక కాందిశీక శిబిరంలో ఇద్దరు సమితి ఉద్యోగులు హత్య చేయబడటాన్నిగూర్చి కార్యదర్శి శ్రీఊథంట్ తమ బాధను, దిగ్భ్రాంతిని అభివ్యక్తం చేశారు.

ఈ హత్య చేయబడినవారిలో ఒకరు సీనార్ పాంకాయిన్ ప్రెజెమోసి. ఈయన ఇటాలియను, కిపు రాష్ట్రంలో సమితితరపున పనిచేస్తున్నారు.

రెండో అతను శ్రీ జీన్‌పెకిక్ ఫ్రెంచివాడు ఈయనగూడా కిపు రాష్ట్రంలోనే పని చేస్తున్నారు.

బురుండీనుంచి వచ్చిన కాందిశీకులు వ్యక్తులొంగ అవ్రగ్రామంలో వున్నశిబిరం పట్టుకొని చంపినట్లు సమితిప్రతినిధి ఒకరు చెప్పారు.

బ్యాంకు సిబ్బందికి అధిక కరువుభత్యం

త్రైపక్షసమావేశంలో సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: బ్యాంకులలో పనిచేసే గుమాస్తాలకు 6 శాతం, దిగువ సిబ్బందికి 8 శాతం చొప్పున కరువుభత్యం ఈ నెల 1 నుంచీ పెరుగుతుంది.

'ఏ' తరగతిబ్యాంకులవిషయంలో 'నాల్గవప్రాంతం' అనేది సెప్టెంబరు 1 నుంచీ రద్దుఅవుతుంది.

ఈ మేరకు బ్యాంకుఉద్యోగి సంఘాలు, యజమాని సంఘాలమధ్య సమాధానం కుదిరింది. ఈ సమాధానం కుదిరటానికి తోడ్పడిన భారతప్రభుత్వ చీఫ్ లేబర్ కమీషనర్ ఈ రీత్యా బ్యాంకులు చెల్లించవలసిన సొమ్ము సాలుకు 120 లక్షలు అని తెలియజేశారు,

బ్యాంకు ఉద్యోగులకూ, యజమానులకూ మధ్యవున్న మిగతా వివాదాలు బొంబాయిలో ఈ నెల 23-న జరిగే త్రిపక్ష ఉపసంఘం సమావేశంలో చర్చించబడతాయి. అవి ప్రావిడెంటుఫండు పెచ్చింపు, గ్రాట్యూయిటీ, 'బి', 'సి' తరగతుల బ్యాంకుల విషయంలో కూడా నాల్గవ ప్రాంతాన్ని రద్దుచేయటం ఈ సమస్యలకు సంబంధించినవి.

ఒకే రాకెట్‌తో ఒకేసారి 3 స్పుత్నిక్‌ల ప్రయోగం

రష్యన్ రాకెట్ నిపుణుల ప్రతిభ

మాస్కో, ఆగస్టు 18: ఒక కొత్తరకం రాకెట్‌తో రష్యన్ రాకెట్ నిపుణులు మూడు స్పుత్నిక్‌లను అంతరిక్షంలోకి ప్రయోగించారు. ఇట్లా ఒకే రాకెట్ సహాయంతో ఒక్కసారిగా మూడు స్పుత్నిక్‌లను ప్రయోగించడం ఇదేమొదటిసారి.

ఈ రాకెట్ సహాయంతో నేడు రష్యన్ రాకెట్ నిపుణులు కాస్మోస్ 38, 39, 40—ఈ మూడు స్పుత్నిక్‌లను ఒకేసారి వదిలారు. ఇవి ఇప్పుడు ఒకే కక్ష్యలో ప్రయాణం చేస్తున్నాయి. అంతరిక్ష పరిశోధనకు అవసరమైన పరికరాలు ఈ స్పుత్నిక్‌లలో వున్నాయి.

జనవరిలోను, జులైలో రష్యా శాస్త్రీయ ఎలక్ట్రాన్ క్షేత్రపు ఉపగ్రహాలను ప్రయోగించింది. అయితే అది వేరువేరు కక్ష్యలో సంచారం చేస్తున్నాయి.

వ్రాయండి సాయ్‌మా
ఫౌంటెన్ పెన్‌లతో
బాల్ పెన్‌లతో
పెన్‌క్రాఫ్ట్ ఏజెన్సీ (ఇండియా)
ఓల్డ్ పాత్రా రోడ్, అకోలా, బరోడా-5.

తామర
తామర
తామర
తామర
తామరా?
అమృతాంజన్ లిమిటెడ్‌వారి
డెర్మల్ ఆయింట్‌మెంటు
రాస్తే అమోఘమైన గుణం ఇస్తుంది.
దురదలకు పాసిన కాళ్లకు కూడా బాగా పనిచేస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్. మద్రాసు . బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

గుంటూరు మునిసిపాలిటీ - నోటిఫికేషన్

1964—65 సంవత్సరమునకు కన్సర్వెన్సీ పన్నులకు, ఎండుగడ్డి, పశువులమేతకు జొన్నలు వగైరాలు సప్లయి చేయుటకు 28-8-64 తేది మ॥ 3 గంటల వరకు సీలు చేసిన టెండర్లు అందుకొనబడి, అదే రోజు మ॥ 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూళ్లు బుక్కొక్కటి రు. 1/- వంతున 27-8-64 తేది మ॥ 3 గంటల వరకు పొందవచ్చును. ఇతర వివరములు మునిసిపల్ హాలు ఆఫీసరు నుండి అన్ని పనిదినాలు రోజులలోను ఆఫీసు వేళలలో వచ్చి తెలుసుకొనవచ్చును. చెక్కులు అంగీకరించబడవు. ఎర్నెస్టు మనీ డిపాజిటు రు. 175/-

వరుస నెం.	పని పేరు	అంచనా మొత్తము	డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు
		రు.	రు.	రు.
1.	కొరిటిపాడునందు ఆచారి రోడ్డు జంక్షను నుండి థియో సోఫికల్ లాడ్జివరకు రింగు రోడ్డును బాగు పర్చుట.	13,000/-	650/-	6-12
2.	కొరిటిపాడునందు ఆచారి రోడ్డు జంక్షన్‌నుండి నెహ్రూ కైబ్రరీ వరకు రింగురోడ్‌ను బాగుచేయుట.	15,500/-	775/-	7-14

మునిసిపల్ ఆఫీసు గుంటూరు
తేది 16-8-64

(సం) మహమ్మద్ ఖలీల్ అహ్మద్,
కమీషనర్.


WELLWORTHY
వెల్‌వర్థీ పిస్టనులు మరియు లైనరులు, పవర్-ప్యాక్ రింగులు మరియు పిన్నులు
ఆటోమాబైల్ ఇంజనులకు విశిష్టకరమైన పరికరాలు
మద్రాసు, ఆంధ్ర, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు బెంగళూరు
తయారుచేయువారు:
ఇండియా పిస్టన్స్ లిమిటెడ్, మద్రాసు.

గుజరాత్ మంత్రివర్గం: అవిశ్వాస తీర్మానం

అహ్మదాబాదు, ఆగస్టు 18: గుజరాత్ మంత్రి మండలిపై ఆగస్టు 24 న రాష్ట్ర శాసనసభలో ఒక అవిశ్వాసతీర్మానం చర్చకు రానున్నదని తెలుస్తున్నది.

ఈ తీర్మానాన్ని ప్రతిపక్షంవారు ప్రతిపాదిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఆహార పరిస్థితి పరిష్కరించలేక పోయిందని ధరలను అదుపులో పెట్టలేక పోయిందని ఇందులో ఆరోపణలు చేయబడినాయి.

ఈ తీర్మానాన్ని ఎజెండాలో చేర్చినట్లు ప్రకటించబడింది.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ ద్వాదశి 1964 సం॥ ఆగస్టు 20 గురువారం శు॥ ద్వాదశి ఉ 7-31; ఉత్తరాషాఢ (పూర్తి); వర్జ్యం ప. 2-12 ల 3-57 కు.

శు॥ త్రయోదశి ఆగస్టు 21 శుక్రవారం శు॥ త్రయోదశి ప. 9-11; ఉత్తరాషాఢ ఉ. 7-44; వర్జ్యం ప. 12-2 ల 1-45 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కేల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ ద్వాదశి
గురువారం

నాగభూమిలో శాంతి

భారతప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం నాగవిద్రోహులు కాల్పులు విరమించడానికి అంగీకరించడం సంతోషించదగిన విషయం. మాట తిరుగుబాటు లేకుండా ఈ నిర్ణయాన్ని వారు అమలుజరిపిన ట్లయితే సెప్టెంబర్ 5 వ తేదీ అర్ధరాత్రినుంచీ నాగభూమిఅంతటా చెదురుమదురుగా సాగుతూ ఉన్న పోరాటం పూర్తిగా ఆగిపోతుంది.

శాంతి సంఘమంటూ ఒకటి ఏర్పడి నాగవిద్రోహులతో చర్చలు జరపడాన్ని, వెనుకటి తమవైఖరికి కొంత విరుద్ధంగా శాంతిసంఘం కృషిని భారత ప్రభుత్వం ప్రోత్సహించడాన్ని దేశంలో అనేక వర్గాలవారు విమర్శించారు. ఈ విమర్శలు సహేతుకమైనా, కాకపోయినా, నాగభూమిలో మామూలు పరిస్థితి ఏర్పడటమే ప్రధానమన్న దృష్టితో చూచినట్లయితే, ఇప్పుడు సాధించిన ఈ ఫలితాన్ని బట్టి శాంతి సంఘాన్ని, భారత ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు.

ఫిజోమహా విద్రోహ చర్యల కారణంగా నాగభూమిలో అశాంతి, అల్లకల్లోలం ఏర్పడి దాదాపు ఐదు సంవత్సరాలైంది. నాగవిద్రోహులను చాలా మటుకు హతమార్చినా, ఇటీవల నాగులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేసి పీలో ఆవో నాయకత్వాన ప్రజాప్రభుత్వం నెలకొల్పినా, అక్కడ అశాంతి పూర్తిగా తొలగిపోలేదు; అధికపాదడిపా అయినా నాగ విద్రోహుల దాడులు తప్పడం లేదు. ఈ పరిస్థితిలో కాల్పుల విరమణ ఒప్పందం, నాగభూమిలో ప్రశాంతంగా జీవించే వారికి భద్రత ఏమకూర్చడానికి, క్రమేపీ అక్కడి మామూలు పరిస్థితి నెలకొనడానికి తోడ్పడి తీరుతుంది.

అయితే కాల్పుల విరమణతోనే నాగవిద్రోహుల సమస్య పరిష్కారమైనట్లుగాదు; తుది పరిష్కారానికిది తొలిచర్య మాత్రమే. ఆ పరిష్కారం ఎలా ఉంటుంది, వచ్చేనెల రెండవ వారంలో నాగవిద్రోహుల ప్రతినిధులకు, ప్రభుత్వానికిమధ్య ప్రారంభంకాబోయే సంప్రదింపులు ఏ తీరుగా సాగుతాయి అన్నదిఇప్పుడప్పుడేఊహించలేం. నాగవిద్రోహుల వైఖరి ఇంకా మారనిదే ఈ చర్చలు సాఫీగా సాగడం కష్టం. నాగభూమిలో ఇప్పటి వేర్పడివున్న ప్రభుత్వం నాగజాతికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వంకాదని, తా మేర్పాటు చేసిన ఫెడరల్ ప్రభుత్వంతోనే సంప్రదింపులు జరపాలని మొదట్లోనే పట్టిన మొండిపట్టు మాన పీలో ఆవో ప్రభుత్వం కూడా ఈ సంప్రదింపులలో పాల్గొనవచ్చని ఒప్పుకున్నప్పటికీ. భారతప్రభుత్వం ఏవిధంగానూ అంగీకరించడానికి వీలు లేని మరో రెండు కోర్కెలను నాగ విద్రోహులు వదులుకోలేదనే తెలుస్తున్నది: మాటిల్లో (1) నాగభూమి భవితవ్యం, నాగప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి ఉండవలసిన సంబంధాలు చర్చించాలి; (2) మణిపూర్ అస్సాంలలో నివశిస్తున్న నాగులవిషయంకూడా ఈ చర్చలలో రావాలి. ఇందులో మొదటికోర్కె అంగీకరించడమంటే భారతసమాఖ్యలో అంతర్భాగంగా నాగరాష్ట్రాన్ని సృష్టిస్తూ చేసిన శాసనాన్ని, ఆ శాసనం ప్రకారం ఏర్పడిన నాగప్రభుత్వాన్ని రద్దుచేసి, స్వతంత్ర నాగరాజ్యాన్ని గుర్తించి ఆ విధంగా భారతప్రభుత్వపు సంబంధాలను పునర్నిర్ణయించుకోవలసి ఉంటుంది; రెండవ కోర్కె అంగీకరించడమంటే, అస్సాం మణిపూరులో స్వల్ప సంఖ్యలో నాగులు నివశించే ప్రాంతాలనుచీల్చి స్వతంత్ర నాగరాజ్యంలో కలపాలి. ఉంటుంది. ఇవి అర్థం పర్థం లేని, ప్రమాద భూయిష్టమైన కోర్కెలని వేరేచెప్పనక్కర్లేదు.

భారత సమాఖ్యలో స్వపరిపాలనాధికారంగల రాష్ట్రాలలో ఒకటిగా అవతరించినప్పటికీ నాగభూమి భవితవ్యం తేలిపోయింది. ఇది కొహిమా మహానభ నిర్ణయానుసారం భారతప్రభుత్వం రూపొందించిన ఏర్పాటేగాబట్టి క్రితం జనవరిలో జరిగిన ఎన్నికలలో నాగ ప్రజాబాహుళ్యం ఈ ఏర్పాటును ఆమోదించింది. కాగా ఇప్పుడు నాగభూమి భవితవ్యంగురించి తిరిగి చర్చకు పూనుకుంటే, పదేపదే పార్లమెంటులో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను భంగం చేయడమే గాక ఒకదారిలోబడి సాఫీగా నడుస్తున్న రాష్ట్ర వ్యవస్థను భగ్నంచేసినట్లే అవుతుంది.

నాగవిద్రోహులతో చర్చించవలసినదల్లా ఇప్పటి నాగ ప్రభుత్వంతో వారెంత మటుకు సహకరిస్తారు; అందుకు ప్రత్యామ్నాయంగా కల్పించవలసిన సదుపాయాలేమిటన్నదే. ఇదికానిచో చర్చలు అసంగతం.

నదీజలాల సమస్య

1951 ఒప్పందానికి కట్టుబడి ఉండాలని తెన్నేటి విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18: కృష్ణా, గోదావరీ నదీ జలాల కేటాయింపు విషయంలో 1951 ఒప్పందానికి అంటి పెట్టుకుని ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభలోని సోషలిస్టు డెమోక్రటుల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం తంతిద్వారా కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల సహాయమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

నదీజలాల సమస్యపై రేపు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమవుతున్నట్లు శ్రీ విశ్వనాథం ఈ తంతిని పంపించారు.

తంతిలో యిలా ఉన్నది:—"1951 ఒప్పందంకింద ఆంధ్రప్రదేశ్‌కు జరుపబడిన కేటాయింపులతో జోక్యం కలుగజేసుకోవటం, అది పరిమాణంలో ఆంధ్రప్రదేశ్ సాధ్యార్థాలైన గోదావరి—కృష్ణ లోయల ఉన్న సద్యయోగ్యమైన ప్రాంతం పరిమాణానికి తక్కువదే అయినా, జారీయు అనే పరిస్థితి నింకా దిగజార్చుతుంది. శాశ్వతమైన క్లిష్ట సమస్యను తీసుకుని వస్తుంది. ఇప్పటికే గత మూడేళ్లుగా ఆహారోత్పత్తి స్తంభించివుంది. ఆహార ధాన్యాల సగటుల పెరుగుదల తీరులోనేగాక మనకు ఏటా సుమారు 25 లక్షల టన్నుల మనుషులున్నారు. ఆహారోత్పత్తి తగ్గుతుంగా, పాడుపుగా, పస్తులుంటూ సాధించిన గొప్పతనం దానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి. తేలిక సమావేశంలో 1951 ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నాను."

సహకారసంఘాల చట్టం

--కొన్ని ప్రధానాంశాల పరిశీలన

శ్రీ తోట రామస్వామి
[ఆంధ్రప్రదేశ్ సహకారశాఖమంత్రి]

1964 ఆగస్టు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం (1964) అమలులోనికి వచ్చింది. ఇది ఆంధ్రప్రదేశ్ సహకార ఉద్యమ చరిత్రలో గొప్పవిశేషంగా పేర్కొన తగినది. ఈ చట్టం వల్ల సహకారోద్యమాభివృద్ధికి సంబంధించి ఏకీకృతమైన విధానాలను, పద్ధతులను అనుసరించడానికి వీలు ఏర్పడుతున్నది. 1904 లో సహకారోద్యమాన్ని విదేశీపాలకులు ఈదేశంలో ప్రారంభించినప్పుడు అది ప్రధానంగా వ్యవసాయదార్ల అవసరాలకు పరిమితమైన ప్రదేశాలకు కలవారికి పరపతిని సమకూర్చడానికి ఉద్దేశింపబడింది. అప్పుడు చెయ్యబడిన చట్టములో పరపతి సంస్థలను రిజిస్టరు చేసేందుకు మాత్రమే వీలు కల్పించబడినాయి. ఆ తర్వాత ఈ సంస్థను వర్తకవేత్తిస్తూ పెంచడానికి, ఉత్పత్తిదార్లకు, వినియోగదార్లకు కూడా ఉపయోగపడే విధంగా సహకార సంఘాలను ఏర్పాటు చేయటానికి అవసరము, అగత్యము కన్పించటం వల్ల 1912 లో ఇందుకు సంబంధించి ఇంకో కొత్త చట్టం చెయ్యబడింది. దీనితో 1904 చట్టం మూల పడిపోయింది. 1912 చట్టంలో పై ఉద్దేశాలతో ఏర్పడిన సహకార సంఘాలను ఏర్పాటు చేసుకు నేందుకు వీల్లు సృష్టించ బడినాయి.

1919 లో సహకార వ్యవహారం రాష్ట్ర అధికారులకు వెంచిన విషయంగా గుర్తించబడింది. ఎప్పుడు వివిధ రాష్ట్రాలు వేరువేరు సహకార సంఘాల చట్టాలను చేశాయి. ఆటువంటి చట్టం 1932 లో మద్రాసు రాష్ట్రంలో చేయబడింది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ చట్టమే ఆంధ్ర ప్రాంతంలో చెల్లుబడి అవుతూ వచ్చింది. తెలంగాణా ప్రాంతంలో 1952 హైదరాబాదు సహకార సంఘాల చట్టం అమలులో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1956 నవంబరులో ఈ రెండు చట్టాలను పరస్పరం పరచి రాష్ట్రమంతటికీ ఒకే చట్టం తయారు చేయవలసిన, అగుట కవసరమైన అవసరం ఏర్పడింది. ఆతర్వాత రెండు చట్టాలనుగురించి జరిగిన సమీక్షలో అనేక విషయాలలో చాలా తేడాలు కన్పించాయి. ఈ చట్టాల్లో పెద్ద మార్పులు చేస్తేగాని ఇవన్నీ వ్యవహారం కుదురుకొచ్చేట్టు కన్పించలేదు. అందువల్ల ఇప్పుడు మూడ్రాష్ట్రాలకు ఈ చట్టాన్ని రాష్ట్రమంతటికీ అనుగుణంగా తయారు చేయు నట్లు నిర్ణయించి చేయటమైంది. ఈ చట్టాన్ని తయారు చేసేటప్పుడు జాతీయ స్థాయిలో జరిగిన పనులన్నీ దృష్టిలో ఉంచుకొనబడినాయి, అంతేగాక ఇరుగు పొరుగున ఉన్న మద్రాసు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో కొత్తగా చేయబడిన శాసనాలను కూడా పరిశీలించటం జరిగింది స్థానికులైన అనుభవజ్ఞుల అభిప్రాయములను, ఆంధ్రప్రదేశ్ సహకారసమాఖ్యలోని అభిప్రాయములనుకూడా గ్రహించి బిల్లులోని అంశాలు తయారు చేసి 1963లో దానిని శాసన సభలో ప్రవేశపెట్టటం జరిగింది

ఈ కొత్త చట్టంలో సహకార సంఘాల నిర్వహణకు సంబంధించిన విశాలమైన సిద్ధాంతాలు, అధికార వివరాలు ఉదహరించబడినాయి. అయితే సహకార సంఘాలకు బై—లా'లు చేసుకునేందుకు కాబల్సినంత అవకాశం వదలబడింది. అట్లాగే రోజువారీ పనుల నిర్వహణకు అవసరమైన నిబంధనలను రూపొందించుకునే అవకాశములను కూడా ఈ చట్టం సహకార సంఘాలకు ఇస్తున్నది. వ్యాపార నిర్వహణలో మారుపుడు దోషాలు చేస్తూండటం సహజం గనుక ఆ విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని ఇందులో అటువంటి దోషాలను నివారించడానికి, జరిగినప్పుడు సరిదిద్దటానికి తగు ఏర్పాట్లు ఈ చట్టంలో చేయబడినాయి. ఇది ఇందులో ఉన్న కొత్త విశేషం. రిజిస్ట్రారుకు ప్రత్యేకమైన, సుస్పష్టగా నిర్వచించ బడిన అధికారాలను ఈ చట్టం యిస్తున్నది. సహకార సంఘాల పరిపాలనలోనూ, యాజమాన్యంలోను సభ్యులకు సహకారంతో నివారించి, తొలగించి ఆ సంఘాలు స్వస్థంగా నడిచేందుకు వీలుగా ఈ అధికారాలు ఉద్దేశింప బడినాయి.

ఈ చట్టంలో ప్రధానమైన అంశాలు యివి:

1. రిజిస్ట్రేషను: ఒక సంఘం అందులో చేరే తొలి సభ్యుల యొక్క అర్థికమైన యోగ్యతలపాలు లభ్యమయినదే లక్ష్యంగా పెట్టుకుని, ఆ సదరు సహకార సిద్ధాంతాల ప్రకారం నడపించ దలచుకున్నప్పుడు ఈ చట్టంలోని 4 వ సెక్షను ప్రకారం అది రిజిస్టరు కావచ్చు. అట్లా రిజిస్టరు అయిన సంఘం జయప్రదంగా నడుస్తుందన్న నమ్మకం ఉందా. అంతేగాక ఆ సంఘం సహకారోద్యమ అభివృద్ధికి ఏవిధంగానూ ప్రతిబంధకంగా పని చేయదన్న హామీ కూడా అవసరం. ఇప్పుడు ఒక సంఘాన్ని రిజిస్టరు చేయాలంటే వేర్వేరు కుటుంబాలకు చెందిన 10 మంది వ్యక్తులు కలిసి రిజిస్ట్రేషను కోసం దరఖాస్తు పెట్టకోవాలి. ఇది నిబంధన.

శ్రీ తోట రామస్వామి — [ఆంధ్రప్రదేశ్ సహకారశాఖమంత్రి]

అంటే సహకార సంఘం అనేది కొంతమంది స్వంత ఆస్తి కాకుండా చూసేందుకు ఈ విధి నిబంధించ బడింది. సహకార సంఘాలను దిక్కుమార్లు చేయుటంలో ఆలస్యం కాకుండా చూసేందుకు! కూడా ఈ చట్టంలో ఏర్పాటు జరిగింది. ఈ రిజిస్ట్రేషనుకు నిబంధనలు కింద కాల పరిమితి నిర్ణయించాలి అని చట్టంలో ప్రత్యేకమైన అంశంఒకటి ఉదహరించ బడింది.

2. సభ్యత్వం: భారత రాజ్యాంగం సమాజ న్యాయాన్ని సాధించాలని చెబుతున్నది. ఇప్పుడు సహకార సంఘాలు ఉన్నాయంటే అవి ప్రభుత్వం మూలంగా అనేకమైన సౌకర్యాలను, హక్కులను పొంది, అనుభవిస్తున్నాయి. అందువల్ల ఈ సంఘాలు సమాజ న్యాయ ప్రధాన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండి తీరాలి, సహకార సంఘాలు ఎవరో కొందరి సొత్తు మాత్రమే కాకుండా నివారించేందుకు, 'బహిరంగ సభ్యత్వాన్ని ప్రోత్సహించేందుకు లేక అటువంటి సౌకర్యం కలిగించేందుకు ఈ చట్టంలో ఏర్పాట్లు చేయబడినాయి. ఏ సహకార సంఘం యొక్క యాజమాన్యపు సంఘమైనా ఎవరినైనా సభ్యత్వాన్ని నిరాకరించి నట్లయితే అటువంటి వారు రిజిస్ట్రారుకు ఈ చట్టం ప్రకారం అప్పీలు చేసుకోవచ్చు ఏ సహకార సంఘం కానీ 'తగినంత కారణం' లేకుండా అటువంటి సభ్యునికి సభ్యత్వాన్ని నిరాకరించ కూడదు ఒక సంఘం లోకరికి సభ్యత్వాన్ని యివ్వడానికి నిరాకరించిన సమయంలో ఈ నిరాకరణకు సంబంధించిన నిర్ణయాన్ని, ఆ నిర్ణయం తీసుకున్న 15 రోజులలోనూ, లేక సభ్యత్వపు దరఖాస్తు పెట్టబడిన తేది నుంచి 60 రోజులలోనూ తెలియ చేయవలసి ఉంటుంది ఏ సహకార సంఘమైనా ఇట్లా నిర్ణయాన్ని చేయలేక పోయిన పక్షంలో దరఖాస్తుదారుడు ఆ సంఘంలో సభ్యుడు కాగల ప్రకారాన్ని ఈ చట్టం ఏర్పాటు చేసింది — సెక్షన్ 19(3).

3. సంఘం కృషిని గూర్చిన అంశాలు: సహకార సంఘం అన్నది అందులో సభ్యులుగా ఉండటానికి సంతృప్తికరమైన, లాభదాయకమైన విధంగా సేవ చేయవలసి ఉంటుంది సహకార సంఘం యొక్క ప్రధానోద్దేశం యిదే. సార్వత్రికము, బహిరంగమూ అయిన సభ్యత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సిద్ధాంతంలో ఉన్న అర్థం యిదే. సంఘంలోని ప్రతి సభ్యుడు ఆ సంఘం వలన ప్రయోజనకరమైన సేవలను అనుభవిస్తూ ఉండాలి పొందుతూ ఉండాలి. ఇట్లా సభ్యులు సేవలు పొందటానికి, అవి నిరాకరింపబడినప్పుడు రిజిస్ట్రారుకు అప్పీళ్లు చేసుకోవడానికి ఈ చట్టంలో అవకాశాలు కల్పించబడినాయి. అయితే ఆ సంఘం సభ్యులు కోరిన సౌకర్యాలను సమకూర్చుగల స్థితిలో ఉండాలి.

సహకార వ్యవహారంలో శీలం చాలా ప్రధానమైన విషయం. సహకారం అంటేనే శీలం యొక్క మూర్త స్వరూపం. అందువల్ల, సహకార సంఘాల్లో సభ్యులు నిజాయితీతోనూ, ఇంగితంతోను వ్యవహరించకపోయినట్లయితే వారు ఆ సంఘంలో సమర్థంగా పాల్గొనలేక పోతారు. ఈ కారణం చేత దివాలా తీసిన వారి నైతికంగా నిలకడలేని వారికి ఈ సంఘాల్లో సభ్యత్వం ఉండరాదని నిర్ణయించ బడింది. (సెక్షను 21.) సహకారోద్యమానికి సంబంధించిన ఆర్థికమైన, సామాజికమైన విలువలను ఇది ఇలా వ్యక్తం చేస్తున్నది.

అప్పులు మంజూరు చేయటంలో జరుగుతూ ఉన్న అలస్యాన్ని గూర్చి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. అందువల్ల సంఘంలోని సభ్యులు అప్పు తీసుకుంటూ ఉన్నప్పుడు ప్రకటనల ద్వారా 'బాధ్యత'ను పేర్కొనడానికి ఏర్పాటు జరిగింది. తన తాలూకు ఫలానా ఫలానా భూమి ఫలానా ఫలానా బాధ్యతకు లొగ్గి ఉంటుంది. అని ఆ సభ్యుడు ప్రకటిస్తే చాలు. ఈ విధంగా తనభాగానికి సంబంధించిన 36 (1) సేక్షన్లను ప్రకారం అనుసరించ వలసిన జటిలమైన మర్యాదలన్నీ తొలగించ బడినాయి.

4. యాజమాన్యం: సభ్యులంతా శక్తి వంచన లేకుండా సంఘం యొక్క కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే సహకార సంఘమైనా సమర్థంగా పని చేస్తుంది. చట్టంలోని వివిధాంశాలకు, నిబంధనలకు, 'బై—లా' లకు లోబడి ప్రతి సంఘం యొక్క 'జనరల్ బాడీ'యే ఈ సంఘం వ్యవహారాల్లో సర్వాధికారాలను నిర్వహిస్తుంది. అయితే పెద్ద పెద్ద సహకార సంస్థల్లో ఈ 'జనరల్ బాడీల' వల్ల పెద్దవిగా ఉంటాయి కాబట్టి సమర్థంగా పని చేయటం సాధ్యం కాదు. అందువల్ల ఈ పెద్ద 'జనరల్ బాడీ'లకు ప్రాతినిధ్యం వహించే కుదిమట్టమైన 'జనరల్ బాడీ'లను ఏర్పాట్లు చేయటం ప్రజాస్వామికమైన పద్ధతులో యాజమాన్యం జరపటానికి తగిన ఏర్పాటుగా కన్పిస్తుంది. ఈ రెండు రకాల 'జనరల్ బాడీలు' బాధ్యతలను స్పష్టంగా నిర్వచించి నప్పుడు ఈ సంఘాలు క్రమ పద్ధతిలో పని చేసేందుకు సావకాశం కల్గుతుంది. (సెక్షను 30.)

బాధ్యతగల, సమర్థమైన నాయకత్వాన్ని సృష్టించేందుకు, ఆ నాయకత్వాన్ని సహకారోద్యమ వ్యవహారాలను చూస్తూ దానిని ఈఉన్నతమైన నైతిక, సామాజిక, లక్ష్యాల సాధనలో లబ్ధి ముఖంగా నడిపించేందుకు వీలుగా ఈ చట్టంలో నిర్దిష్టమైన కాలవ్యవధులకు పని చేసేందుకు సంఘాన్ని ఏర్పాటు చేసి దానికి సహకార సంఘపు యాజమాన్యపు బాధ్యతను అప్పగించేందుకు (ఏర్పాట్లు చేయబడినాయి. (సెక్షను 31.

5. వోట్లు: సహకారోద్యమంలో తంకు, ఒక వోటు అనే పద్ధతి గుర్తించబడింది కొంతమంది మనుష్యులు సేరి సహకార సంఘపు పరిపాలనపై పట్టిడి తెచ్చే పద్ధతులకు వీలు అంటూ లేకుండా చేయటానికి ఏ సభ్యునికి ఎన్ని వాటాలు ఉన్నా సభ్యునికి ఒక్క వోటే అన్న నిబంధన ఇందులో విధించబడింది. అంటే ఏ సభ్యునికి ఎన్ని వాటాలు ఉన్నా అతడికి ఉండే వోటు ఒక్కటే. ప్రాక్సీ వోటింగు పద్ధతిని పూర్తిగా ఎత్తివేసి ప్రతి సభ్యుడు వోటింగులో పాల్గొనే ఏర్పాట్లు చేయబడినాయి (సెక్షను 25 (1) కొన్ని రకాల సహకార సంఘాల్లో రహస్యపు బ్యాలెట్ పద్ధతి ప్రవేశపెట్ట బడింది. ఇందుకోసం సవివరమైన నిబంధనలు కూడా ఉన్నాయి. —సవేసం]

రెండేండ్లపాటు కాశ్మీర్ ప్రస్తావన వాయిదా

జయప్రకాశ్ సూచనను పాకిస్తాన్ అంగీకరించకపోవచ్చునని అబ్దుల్లా

న్యూఢిల్లీ, ఆగస్టు 18: కాశ్మీర్ విషయాన్ని రెండేండ్ల పాటు కదలించకుండా వుండటానికి పాకిస్తాన్ అంగీకరించక పోవచ్చునని షేక్ అబ్దుల్లా నేడిక్కడ అన్నారు.

భారత్ పాకిస్తాన్లమధ్య సాధారణ సంబంధాలు ఏర్పడేటట్లు చేయటానికిగాను కాశ్మీర్ విషయాన్ని రెండేండ్లపాటు కదిలించరాదని షేక్ అభ్యర్థునికి తాము సూచించబోతున్నట్టు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఈమధ్య ప్రకటించివున్నారు. దానిపై అభిప్రాయం అడుగగా షేక్ ఈ మాటలన్నారు. అసలు శ్రీ జయప్రకాశ్ అట్లా అనివుంటారా అని మొదట షేక్‌ను దేశం కూడా వెలిపుచ్చారు.

షేక్ అబ్దుల్లా ఇవ్వాళ రాష్ట్రపతితో 75 నిమిషాల సేపూ, ప్రధానమంత్రితో 70 నిమిషాల సేపూ గడిపారు. విదేశీ వ్యవహారాల మంత్రినికూడా కలుసుకొన్నారు.

ప్రధానమంత్రిని కలుసుకొన్నమీదట షేక్ పత్రికలవారితో మాట్లాడుతూ, పాక్ అధ్యక్షుడూ భారతప్రధానీ కలుసుకొనే 'ఘడియ' 'ఎంతోదూరం' లేదన్నారు. శ్రీ జయప్రకాశ్ అధ్యర్థ్యాన ఆదేశం వేడుతున్నబృందం తిరిగి వచ్చినరవ్వాల తేదీన్నియం కావచ్చునన్నారు. వారు రుభయులూ కలుసుకోనటానికి ముందు తాము పాకిస్తాన్‌వెళ్లే అవకాశం లేదన్నారు.

షేక్ అబ్దుల్లా ఇంకా రెండుమూడు రోజులు ఇక్కడ వుంటారు. తాము మళ్ళీ ప్రధానిని కలుసుకొనే ఏర్పాటు ఏమీలేదని, సాధ్యమైతే కలుసుకొంటారనీ, మిగతామంత్రులను కలుసుకోదలుస్తున్నారని ఆయన చెప్పారు. అన్యమ్మలుగావున్న ఆచార్య వినోబా భావేని చూసి వద్దామని కూడా అనుకొంటున్నారు.

మాజీ శాసన సభ్యుని హత్య

హైదరాబాద్, ఆగస్టు 18: పూర్వపు హైదరాబాద్ శాసనసభా సభ్యులుగా వుండిన శ్రీ కొండల్‌రెడ్డి ఆగస్టు 16 ఉదయం కరీంనగర్‌జిల్లా, పాతకవల్లి రైల్వేస్టేషన్ దగ్గర పొడిచి చంపబడినట్లు ఇక్కడి రైల్వే పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వర్తమానంద్వారా తెలుస్తోంది.

కార్మికులకు వస్తువుల సరఫరా పథకం

త్రైపాక్షిక స్థాయీసంఘం చర్చలుజరిపే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కార్మికుల వేతనాలలో కొంత భాగాన్ని వస్తువుల రూపంలో తెచ్చేందుకు విధకాన్ని గూర్చి చర్చించటానికి పచ్చేనెల పార్లిమెంటు శాంతిఒప్పందానికి సంబంధించిన త్రైపాక్షిక స్థాయీ సంఘాన్ని సమావేశపరచాలని కార్మిక మంత్రిత్వశాఖ ఆశిస్తున్నది.

ఈ లోగా కార్మిక శాఖ కార్మికులకు తృణధాన్యాలు, పంచదార, వస్త్రాలను కంట్రోలు ధరలకు సరఫరా చేసే ప్రతిపాదనలను ఆహార, వాణిజ్య తదితర కేంద్ర మంత్రిత్వ శాఖలతో చర్చిస్తుంది. ఈ చర్చల దృష్ట్యా ఒక పథకం రచింపబడుతుంది. దానిని స్థాయీసంఘం ముందు ఉంచుతారు.

ఈ పథకాన్ని ప్రవేశపెడుతూ ఏర్పాటైన శాసనం మంజూరుచేసి రచించబడుతుంటేనూ ఇంకా తలియరాలేదు. కాని పెద్ద పారిశ్రామిక సంస్థల్లో సరఫరా ధరలు అంగళ్ళపు లేక వినియోగదార్ల అంగళ్ళపు తెరవటానికి శాసనాలను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నారు.

వచ్చే సంవత్సరంనుంచి కలకత్తాలో రేషనింగ్!

కలకత్తా, ఆగస్టు 18: వచ్చేసంవత్సరం నుంచి కలకత్తాలోను, విశాలకలకత్తాలోను రేషనింగు ప్రవేశపెట్ట బడుతుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి నిన్న ఇచ్చట తెలియజేశారు.

రాష్ట్రంలోని తరుగుప్రాంతాలలోగూడా ఒక విధమైన రేషనింగ్ ప్రవేశపెట్టబడవచ్చునన్నారు.

నెల్లూరు జిల్లాలో వర్షాభావం

నెల్లూరు, ఆగస్టు 19: వర్షాభావము వల్ల నెల్లూరుజిల్లా, నిగిరి; ఉదయగిరి తాలూకాలలో మంచినీటి కొఱత ఏర్పడిందనీ, దాదాపు 20 వేల ఎకరాలలోని మెట్టపైర్లు దెబ్బతిన్నదని వెలగండ్ల సమితి అధ్యక్షుడు శ్రీ వి. పిచ్చిరెడ్డి, శ్రీ పులివెంకటరెడ్డి (ఎం, ఎల్. ఏ.) గార్లు నిన్న ఇక్కడ చెప్పారు.

గత ఏడాది ఈ సంవత్సరమూ వర్షాలు కురియకపోవటమే యిందుకు కారణమని వారు ఇరువురు తెల్పారు.

ఆహారధాన్యాలకు బ్యాంకుల అడ్వాన్సులు

రిజర్వుబ్యాంకు కొత్త నిర్బంధాలు: ధరల పెరుగుదల దృష్ట్యా చర్య

బొంబాయి, ఆగస్టు 18: ఆహారధాన్యాలు హామీగా పెట్టుకొని బ్యాంకులు ఇస్తున్న అడ్వాన్సులపై రిజర్వుబ్యాంకు కొత్త నిర్బంధాలు విధించింది.

ఇటీవల ఆహారధాన్యాల ధరలు పెరుగుదల దృష్ట్యా ఈ నిర్బంధాలు విధింపబడుతున్నాయి. వీటిద్వారా బ్యాంకులు ఛేసే అడ్వాన్సులలో లాభార్జనకోసం సరుకును నిలవచేయడం కూడదన్నదీ రిజర్వు బ్యాంకు ఆశిస్తున్నది.

పూర్వం పెడ్యూలుబ్యాంకు వడ్లు, బియ్యం, గోధుమ, ఇంకా ఇతర ఆహార ధాన్యాలను కుదువపెట్టుకునేవుడు 100రూపాయల సరుకుకు 35 రూపాయల లేదా అంతకు అడ్వాన్సు ఇచ్చేవి. అంటే 100 కి 65 రూపాయల చొప్పున అడ్వాన్సు ఇచ్చేవి.

ఇప్పుడు రిజర్వుబ్యాంకు ఈ లేదాను 50 శాతందాకా పెంచాలని పెడ్యూలు బ్యాంకులను అదేశించింది. అంటే 100 రూపాయల సరుకు హామీకి 50 రూపాయలు మాత్రమే ఇస్తుడు ఈ బ్యాంకు అడ్వాన్సు నుంచూరు చేయవలసి వుంటుంది.

గిడ్డంగి రసీదుల మీద అడ్వాన్సుల విషయంలోగూడా ఈ లేదా లేక "మార్జిన్" 25 శాతంనుంచి 40 శాతానికి పెంచబడింది. అంటే ఈ రకం రసీదుల హామీమీద పూర్వం ఆహారధాన్యాల విషయంలో 100 కి 75 రూపాయలు అడ్వాన్సు ఇచ్చే ఏర్పాటు వుండగా, ఇప్పుడు ఈ కొత్త నిర్బంధంవల్ల 100 కి 60 రూపాయలు మాత్రమే అడ్వాన్సుగా ఇస్తారు.

"ఇతర ఆహారధాన్యాల"కు సంబంధించిన అడ్వాన్సుల విషయంలో పూర్వం వున్న పరిమితులను గూడా రిజర్వుబ్యాంకు తగ్గించింది. అయితే ఈ ఏర్పాటు వడ్లు, బియ్యం, గోధుమలకు వర్తించదు. "ఇతర ఆహారధాన్యాల"ను హామీపెట్టుకొని బ్యాంకులు ఇస్తున్న అడ్వాన్సులు పెరిగిపోతూ వుండటం చూచి వాటిని తగ్గించడానికి ఈ నిర్బంధం విధించబడింది.

1962 లో సెప్టెంబరు, అక్టోబరు నెలలతో ప్రారంభమైన ప్రతి రెండునెలల కాలంలోను ఇచ్చిన అడ్వాన్సు పరపతి అసలు మొత్తంలో 1964 లో ఈ రెండు నెలలతో ప్రారంభం అయ్యే ప్రతి రెండునెలల కాలంలోను ఇచ్చే సగటు మొత్తపు పరపతిసాయి 90 శాతానికి మించకూడదు. ఇతః పూర్వం ఈ పరిమితి 100 శాతంగా ఏర్పాటు చేయబడివుంది.

ఇతఃపూర్వం ఈ సంవత్సరంలో రెండు సార్లు ఈ అడ్వాన్సులను అదుపులో పెట్టే ఉద్దేశంతో ఆదేశాలు ఇచ్చివుంది.

రోజులు కమ్యూనిస్టుల సత్యాగ్రహం

ఆహారస్థితికి నిరసన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18: కమ్యూనిస్టుపార్టీ (పి. వాదులు) సభ్యులు, స్నేహితులు ఆదివారంనాడు, రాష్ట్రశాసనసభ్యులైన ప్రతిపక్షనాయకుడు శ్రీ మక్తూమ్ మొహియుద్దీన్ అధ్యక్షతన సమావేశమై వచ్చేవారం జరుపబడుతున్న 'హైదరాబాదుబంద్' దృష్ట్యా ఆహారపరిస్థితిగూర్చి పరిశీలన చేశారు.

పి. పి. ఐ. తాలూకు నగరసంఘం కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర ఆహారపరిస్థితిని గూర్చి వివరిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆగస్టు 24 వ తేదీనుండి 26 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందని తెల్పారు. హైదరాబాదులో అగస్టు 24 వ తేదీన ఉస్మాన్‌గంజ్‌లో సత్యాగ్రహం జరుపబడుతుంది. మర్నాడు బ్యాడీగు పరిశమను జాతీయం చేయాలని కోరుతూ వివిధబ్యాంకుల ముందు, హైదరాబాదు స్టాక

మంజూరుచేసిన ఋణాల్లో రు 76 లక్షల వరకు బకాయి

ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు నిర్వహణపై భగవంతరావు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18: ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమలబోర్డు మంజూరు చేసిన ఋణాలలో రు. 20 లక్షలకు పైగా వాయిదాల ప్రకారం చెల్లించవలసిన డబ్బు వసూలు కాలేదని ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమలబోర్డు అధ్యక్షుడు శ్రీ అసగాని భగవంతరావు ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియచేశారు.

శ్రీ భగవంతరావు ఇంకా ఇలా చెప్పారు: సంఘంలోని బలహీనవర్గాలకు సహాయం అందజేయడంలో గాని, సంఘంలోని భాగ్యవంతులు పేదల సంక్షేమాన్ని లక్ష్యం చేయడములో గాని మనము అంతగా కృతకృత్యులం కాలేదని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పూర్వం బహిరంగ అభిప్రాయాన్ని వెలిబుచ్చి వున్నారు. ఈ లోపాన్ని పూరించే ఉద్దేశ్యంతో ఖాదీ గ్రామపరిశ్రమలనుండి ప్రణాళికలు, విధానాలు పునర్వ్యవస్థీకరించ బడుతున్నవని అఖిలభారత ఖాదీ, గ్రామపరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢేబర్ ఈమధ్య బొంబాయిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వెల్లడించి వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ మండలివల్ల మంజూరుచేసిన సంస్థలు 739 వున్నాయి. ఈ సంస్థలన్నీ సహాయాన్ని పొందలంచే అది పారిశ్రామిక సంస్థగానీ, ట్రస్టుగానీ రిజిస్టరు అయిన సంస్థగానీ అయివుండవలెను. 1955–56 నుంచి ఈ సంవత్సరం మార్చి ఆఖరు వరకు రు 1 కోటి 34 లక్షలు విల్లర బుణాల క్రింద, రు 66 లక్షలు విరాళాల క్రింద మన రాష్ట్రానికివ్వబడినవి. ఈ మండలి మంజూరు చేసిన మొత్తాలు ప్రతి పైసాకూడా ఎందుకైతే ఉద్దేశించబడిందో అందుకే వినియోగము కావాలనీ ఈ మండలియొక్క ఉద్దేశ్యం. అందుకేమండలి సర్వలక్షణా కృషి చేస్తుంది.

ఇంతవరకు ఇచ్చిన ఋణాలు రు. 24,95,000 లు మే చివరివరకు వసూలు అయినవి. రు 26,35,000 లు వాయిదాల ప్రకారం వసూలు గావలసింది వున్నదిగాని వసూలుకాలేదు. ఈ వసూళ్లు చేయడానికి తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నాము.

ఈ సంస్థవల్ల జరిగిన సహాయానికి ప్రతిఫలం రూపాయి అణాపైసల్లో చూడగూడదు. పేదలకు సరియైన జీవనకూర్చాన్ని కల్పించడం, వృత్తిని కల్పించడంగూడా ఈ మండలి యొక్క ఉద్దేశ్యం. ఈ మొత్తాలు సరిగా అందజేయడానికి ప్రాంతీయ ఉద్యోగులు వున్నారు. ఇంతవరకు ఈ మండలి మంజూరు చేసిన మొత్తాలు సక్రమముగానే జరిగినవి. ఈ సందర్భములోవచ్చే ఆరోపణలుగూర్చి వేలు విచారణ చేయవలసిన అవసరం వుందనుకోను."

ఈ రాష్ట్రంలో ఈ సంస్థకు సహాయరూపముగా రాష్ట్ర ప్రభుత్వం రు 2,73,000 లు ఇస్తోంది. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ సహాయం ఎక్కువగావుంది. అందువల్ల మన రాష్ట్ర ప్రభుత్వంకూడా సహాయాన్ని పెంచవలసివుంది. ఇప్పుడు మంజూరు చేయవలసిన మొత్తాలు కొన్ని ఉద్దేశించబడిన ప్రయోజనాలకు వినియోగపడలేదు. అట్టి సందర్భంలో మేము చర్య తీసుకుంటాం. 12 సందర్భాలలో ఈ వ్యవహారాలు కోర్టువరకు వెళ్లాయి. మూడు సందర్భాలలో పోలీసులకు రిపోర్టుచేయడం జరిగింది.

1064–65 సంవత్సరానికి కేంద్ర మండలి మనరాష్ట్రానికి రు 122 లక్షలు అప్పుగాను రు 45,39,000 లు విరాళాలుగాను ఇచ్చింది. నిడదవోలు రేణిగ్రేడు, నూజివీడు పట్టణాలలో తీపిబిల్లునుంచి సంచదారచేసే యంత్రాలు అమర్చేసరి పూర్తి అయినది. శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, అనంతపురం, కర్నూలు హైదరాబాద్‌లలోగూడా ఇటువంటి యంత్రాలు వెంకోల్పబడనున్నవి. నిడదవోలులో సంచదార తయారు చేశారుకూడా. రోజుకు ఒక టన్ను చొప్పున వని పూర్తిగా చేయగలరు. బొగ్గుయంత్రాలకి రు 2.25,000 లు ఖర్చు అవుతుందని అంచనావేశారు. తాటిబెల్లం పరిశ్రమాభివృద్ధికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని బోర్డు ప్రభుత్వాన్ని కోరనున్నది. ఒక మంజూరుచేసే మొత్తాలు విషయంలో వర్గ, రాజకీయ పక్షపాతమేమీ ప్రదర్శింపబడుటలేదు. ఈ సంస్థను ఇలా ఏర్పాటుగా ప్రయోజనకరం చేయడానికి బహుశా వచ్చదానికి ఈ మండలిలో బహుశాఖను ఏర్పాటుచేస్తున్నాం. ప్రదానశాఖలాటి బెల్లం శాఖకూడ ఏర్పాటు చేస్తున్నాము."

త్రోమియోజాకు శస్త్రచికిత్స

జనీవా, ఆగస్టు 18: అస్వస్థులైన ఉన్నత సైనిక్ సర్వాధికారి శ్రీ సకారి త్రోమియోజాకు స్వల్ప శస్త్రచికిత్స జరిగినట్లు నిన్నటి నీడు సర్వాధ్యక్షుల తెలియవచ్చింది. ప్రాణవాయువు సన్నటి నిష్పత్తి, అయిగోలతో ఒక గొట్టాన్ని ప్రవేశపెట్టటానికి యీ శస్త్రం జరిగింది.

పెట్రోకెమికల్ పరిశ్రమలు

అభివృద్ధికి అధికప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: దేశంలో మంచి ప్రాంతాలలోనే పెట్రోకెమికల్ పరిశ్రమలను అభివృద్ధిపరచి కార్యక్రమాలకు బాగుగుగా అధికప్రాధాన్యం ఇవ్వబోతున్నట్లు తెలుస్తున్నది.

వాస్తవ సగటులలో ఈ కార్యక్రమం నిర్వహణకుగాను రు 4250–4750 మధ్యలో పెట్టుబడి పెట్టబడవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్ర నిఘాసంఘం కార్యకలాపాలు, విధులు

అతిత్వరలో ప్రకటన: శేషాచలపతి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్ నిఘా సంఘంయొక్క కార్యకలాపాలు, విధులు యిప్పుడు నిశితం చేయబడుతున్నాయని, అనతికాలంలో వాటిని ప్రజలకొరకు ప్రచురింపనున్నామని లా మంత్రి శ్రీ ఎం. శేషాచలపతి నేడు పత్రికలకు తెలియచేశారు.

ప్రతిపక్షాలు నిఘా అధికారాను నియమించవచ్చునని, ప్రతిపక్షత్వ డిప్యూటేషన్‌లో ఒక విభాగం ఉంటుందని ఆయన చెప్పారు. వచ్చిన ఆరోపణలనుగూర్చి దర్యాప్తుచేయటానికి సంఘానికి స్వయంగా ఒక యంత్రాంగంలేదని, సంఘం ఆలోచనలన్నిటికీ అవిరోధి నిర్మాణాత్మకమైన దర్యాప్తుకు పంపిస్తుందని, బ్యూరోవద్దకు వచ్చిన వివేదికపై సంఘం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన వెల్లడి చేశారు.

కేంద్ర నిఘాసంఘం స్వతంత్రంగా వ్యవహరించే సిబ్బందిని ఏర్పాటుచేసుకోవాలని నిర్ణయించుకుంటే రాష్ట్రాలకూడా కేంద్రాన్ని అనుసరిస్తాయని ఆయన తెల్పారు.

ప్రముఖ వార్తాపత్రికలలో ప్రచురితమయ్యే అవినీతి ఆరోపణలకు సంబంధించిన వార్తలను సంఘం గమనిస్తుందని, పత్రికా విలేకరుల వద్దనుండి సమాచారం తెలుసుకోవటానికి కూడా సంఘం ఆసక్తి చూపుతుందని ఆయన తెల్పారు.

కేంద్ర నిఘాసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసరావు ఇటీవల హైదరాబాదుకువచ్చి రెండురోజులు ఉన్నారు. ఆయన శ్రీ శేషాచలపతి ప్రభుత్వులను కలుసుకుని రాష్ట్రనిఘా సంఘం ఇంతవరకు జరిపిన కృషి గురించి తెలుసుకున్నారు.

ఆక్రమిత కాశ్మీర్‌లో తిరుగుబాటు

శ్రీనగర్, ఆగస్టు 18: పాక్ ఆక్రమిత కాశ్మీరులో మానవహక్కులు, ప్రజాస్వామ్యాన్నికోరి జరుపుతున్న పోరాటం ఇప్పుడొక్కసారి ఒక స్థాయిను ఉద్యమరూపాన్ని పుచ్చుకుందని ఇక్కడకు అందుతున్న వార్తల వల్ల తెలుస్తున్నది.

'ఆజాద్ కాశ్మీరు' అధ్యక్షుడు పదవినుండి కుర్షీద్ వైదొలగిన తర్వాత రావల్ కోట ప్రజలు పాక్ అధికారుల జులుం బహిరంగంగా ఎదురు తిరిగారు.

క్రిందటి వారాలకు, మానవ హక్కులను కోరి పోరాడిన సుమారు 400 మందిని అరెస్టు చేశారని, పాక్ సాయుధ పోలీసులు జరపగా వారిలో అనేకులు మరణించారని, మిగిలిన వారిని ఎవరికీ తెలియకుండా రహస్య స్థానాలకు పంపించారని తెలుస్తున్నది.

భారత ప్రాంతంలోనికి దాటిరావటానికి పండలాదిమంది రాజకీయ కార్యకర్తలు ప్రయత్నాలు చేశారని కాని 'ఆజాద్ కాశ్మీరు సైన్యాలు' వారి ప్రయత్నాలను అణగద్రొక్కాయని తెలుస్తున్నది. సైన్యాలు వారి కుటుంబాలను తీవ్రంగా పీడించాయి. రాత్రిళ్లు వారి ఇళ్లపై దాడిచేసి పగవారిని అరెస్టుచేసి, సింధ్‌లోని మాచ్‌జెలుకంటి స్థలాలకు వారిని సంపించారని తెలుస్తున్నది.

సైప్రస్ పరిస్థితి: అమెరికా విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 18: ప్రపంచంలో అన్నిదేశాలు సైప్రస్ విషయంలో భద్రతా మండలి చేపిన తీర్మానాలను పాటించవలసిందని సైప్రస్ పరిస్థితి ఉద్రిక్తపరిచే ప్రకటనలు చేయవద్దని అమెరికా ఒక విజ్ఞప్తి చేసింది.

జైపూర్, ఆగస్టు 18: రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దభవత్ సింగ్ పోటీలేకుండా ఎన్నిక అయినారు.

కాంగ్రెస్ కార్యవర్గం సంతృప్తి

(1-వ పేజీ తరువాయి)

తమ తమ నద్దవున్న నిల్వలను బహిరంగ పరచడానికి అయిన వర్తకులకు రెండువారాలు వ్యవధి ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ విధంగా గడువు తర్వాతగూడా ధాన్యాన్ని దాచిపెట్టేవారిపై కఠిన చర్య తీసుకోబోతున్నది. ప్రభుత్వయొక్క ఈ కృతనిశ్చయత్వాన్ని కార్యవర్గం గమనించింది. కాబట్టి ఇక ప్రభుత్వం ఈ అక్రమ నిల్వదారులపై ఎటువంటచర్య తీసుకున్నా, దేశంఅంతా ప్రభుత్వం వెనక ఒక్కటిగా నిలుస్తుందని, ప్రభుత్వం చర్యలను మనసారా బలపరుస్తుందని కార్యవర్గం బానిస్తున్నది అని ఈ తీర్మానంలో వివరం చేయబడింది.

దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ గరిష్ట ధరలు నిర్ణయించాలని మాచిస్తూ కార్యవర్గం తీర్మానంలో ఇలా పేర్కొన్నారు.

"మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్ పశ్చిమ బెంగాల్ రాజస్థాన్ రాష్ట్రాలలో, టోకు, చిల్లర అమ్మకం స్థాయిలో వాస్తవికమైన గరిష్ట ధరలు నిర్ణయించబడినాయి. తతిమ్మా రాష్ట్రాలు ప్రభుత్వాలు కూడా అలాగే గరిష్ట ధరలు నిర్ణయించాలని కార్యవర్గం అభిప్రాయపడుతోంది. టోకు, చిల్లర అమ్మకం స్థాయిలలోనూ, ఉత్పత్తిదారుల స్థాయిలోనూ న్యాయమైన లాభం పొందే విధంగా ధర నిర్ణయిస్తేనే ధాన్యం వ్యాపారంలో స్పెక్యులేటివ్ ధోరణిని అదుపు చేయడం సాధ్యమవుతుంది. నిర్ణయించిన ధరలను ఖచ్చితంగా అమలు జరుపుతూనే, రైతుకు, వ్యాపారికి తెలిసేటట్లు, ఎక్కువధరలు అడగనే ఆశక్తి ధాన్యం విడుదలకాకుండా తొక్కి పట్టాలన్న ఆశయం ఉండదు. కాబట్టి ధరలను త్వరగా నిర్ణయించడం, ధరలకర్రతని ఎత్తివేసి నడిచేరోజు త్వరలో తీసుకోవడం అత్యవసరం, అలాగే రైతులు, వ్యాపారులు తమవద్ద ఉన్నవి నిల్వలు ప్రకటించేట్టు చేయడం, వారిలో ఎవరివద్ద ఎంత అపరధాన్యాలు ఉంచుకోవచ్చునో ఒక పద్ధతి నిర్ణయించడంకూడా అవసరం. ఆసమతిలేని దానికన్నా మించి అపరధాన్యాలు నిల్వ ఉంచుకున్నవారిపై చర్య తీసుకోవాలి."

రోజురోజు ప్రజలకు అపరధాన్యాల అవసరాన్ని తీర్చడానికి బాటిమ్మని దిగుమతి చేసుకోవడం పద్ధతికదని కార్యవర్గం పరిశీలించి హెచ్చరిస్తోంది. దీర్ఘకాలంగా మనపద్ధతి దేశంలో అపోహలకు తావిస్తూ చేదిగానే ఉండాలని ఇదుకోసం, ఆదికోత్పత్తిని ప్రోత్సహించ గలిగే ధరలను నిలుపుకు నిర్ణయించడం ముఖ్యం. రైతులకు గిట్టుబాటయ్యే ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వం ప్రతినిధులతోను, రైతులతోనూ ఒక సంప్రదింపుని నిలుపుకోవాలి. ఈ సమస్యలు నిర్ణయించడానికి ఆర్థిక సంఘం 64 సెప్టెంబర్ 15 నాటికల్లా అందజేయని కార్యవర్గం ఆశిస్తోంది. వ్యవసాయోత్పత్తి ఖర్చులు లెక్కించడంలో శాస్త్రీయసంగతి కార్యవర్గం గుర్తించింది.

"నిబంధనల ననుసరించే ఋణం మంజూరైంది"

తమ కుటుంబీకులు తీసుకున్న అప్పులపై ఆర్థికమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18: ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి తమ ఇంటిపైన ప్రభుత్వం చేసిన ఖర్చులకు, లఘుపరిశ్రమల కార్పొరేషన్‌నుండి రుణ పటుంబీకులు చేసిన అప్పులకు సంబంధించి ఇచ్చిన వివరంగా ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో ఆయన ఇంకా ఇలా తెలియచేశారు.

నా ఇంటిపైన ఖర్చు చేయబడినట్లు చూపుతున్న రు 38,103.10 పైసలకు సాధారణ పరిపాలనాశాఖ, పబ్లిక్‌వర్క్స్ శాఖనుండి చేకరించిన వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఫర్నిచర్ రు 10,570.10 లు, ఎయిర్‌కండిషనర్ రు 2,987.00 లు, ఎలెక్ట్రిక్ ఫిట్టింగులు (ఫానులు, రిఫ్రిజిరేటరు, ఎలెక్ట్రిక్ పంపు వగైరా) రు. 11,469.90 లు, శానిటరీ ఫిట్టింగులు రు 3,559.00 లు, భవనము మరమ్మతులు, ఎలెక్ట్రిసిటీ, నీరు, వగైరా చార్జీలు రు 6,927.10 లు, గార్డు రూం, మోటారుగారేజ్ నిర్మాణము సహా రు. 2,590.10 లు.

"దీనినిబట్టి ప్రభుత్వ అధికారులకోసము గార్డురూము, గారేజి నిర్మాణములకు రు. 2,590-10 లు ఖర్చు అయినట్లు, మిగిలిన మొత్తము తీసుకొని పెట్టుటకు వీలైన పరికరాలపై ఖర్చు అయినట్లు వెల్లడికాగలదు. విద్యుచ్ఛక్తి నీటిసరఫరాల క్రింద అయిన మొత్తము 2½ సంవత్సరాల మీద అయినట్లు. నిర్మాణములకు వాస్తవముగా ఖర్చు అయింది. రు 2,590.10 లు అయినట్లుగా రు 39 వేలు ఖర్చు అయినట్లు ప్రచారంచేయడం వాస్తవానికి విరుద్ధం. ఈ ఇంటితో ప్రభుత్వానికి సంబంధము లేదు నన్నారు ఈ మొత్తమును సర్దుబాటుచేసే ఏర్పాటుకూడా జరిగినది.

రెండవ అంశం. రెండు లఘుపరిశ్రమల నిమిత్తము మా కుటుంబములోనివారు అప్పు చేయడమునకు సంబంధించినదై వుంది. ఏదైనా లఘుపరిశ్రమను స్థాపించాలనే సంకల్పము మొదట్లో మా జ్యేష్ఠ కుమారుడు ప్రతిపాదించగా 1960 లో కలిగింది. అప్పుడు నేను మంత్రిగానేను. ఆ సమయంలోనే నిజామాబాద్ పారిశ్రామికవాడలో ఒకయూనిట్‌ను కోరుతూ దరఖాస్తు పంపుకోవడం జరిగింది. అప్పుకోసము రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థకుకూడా అర్జీ పంపబడింది. నిజామాబాద్‌లో పారిశ్రామికవాడ ఇంకా రూపొందలేదు. అప్పుడు పనర్ నగర్‌లో ఒక యూనిట్‌కోసము దరఖాస్తు పెట్టుకోబడింది, ఈ లోగా ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పడి ఋణాలు ఇవ్వడం ప్రారంభించింది. యంత్రమును కొనేందుకు అప్పుఅడగడం మంజూరు కావడం జరిగింది. ఈ సహకార పారిశ్రామికవాడకూడా ఇంకా రూపం దాల్చనందున, వెంటనే పరిశ్రమను ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యామ్నాయస్థలం లభించినందున స్థలం, భవన నిర్మాణం యంత్రాల నిమిత్తము అప్పు అడగడంమంజూరు చేయడం జరిగింది.

కార్పొరేషన్ 1963 ఫిబ్రవరి 20 న సమావేశం 29 న సమావేశమై అప్పుదరఖాస్తులను పరిశీలించారు. 82 దరఖాస్తులలో 13 మాత్రం నిరాకరించబడినవి. ఇతర సభ్యులంచరిపినలేనే మా కుటుంబ సభ్యులకుకూడా ఋణము మంజూరు చేయడానికి అవసరమైన అన్నినిబంధనలు పాటించబడినవి. తగిన హామీ చూచే ఋణం మంజూరు చేయబడింది. అప్పు మొత్తము స్థిరాస్తి విలువలో 75% కు మించివుండదు. మంజూరు అయిన రు 1,80,000 లలో రు 45,430 లు తీసుకోవడం జరిగింది. ఇందులో రు 20,220 లు పరిశ్రమ వెలకొల్పదలచిన స్థలం. (3387.85 చదరపు గజాలు) విలువలో 75% కు సమానముగా వుంది.

స్థలానికి గజానికి రు 8లు విలువకట్టారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో స్థలం విలువ గజము రు 10 ల వరకు వుంది. ఇప్పుడు ఇంకా ఎక్కువగా వుంది మిగిలినరు26,210లను భవన నిర్మాణమునకు నిర్మాణం ప్రగతిబట్టి దపాలవారీగా ఇవ్వబడింది.

డబ్బుతీసుకున్నప్పుడూ కార్పొరేషన్ నిబంధనలప్రకారం సరిపడినంత హామీవున్నదీ లేదీ చూచుకుంటూవుండేవారు ఇంకా భవనాలు నిర్మాణం జరుగుతున్నది. యంత్రాలకు ఇంకా అమర్చలేదు. యంత్రాలను పంపుచేసి మొత్తమును తీసుకోనలేదు కూడా పరిస్థితి ఇది అయి వుండగా కుక్కుట కేంద్రాలకు కావలసిన ఆహారపదార్థాలను నేటికీ ఇంకా ప్రారంభము గాని 'పి.యూ.పి.యు'నుండి కొనవలసిందిగా స్టాపింగ్ శాఖవారు ఆదేశించేట్లు ప్రచారించడము దుష్ప్రచారం తప్ప నేరు ఏమీగాదని చెప్పవలసి వస్తుంది.

ప్రజలలో ఈ దుష్ప్రచారమువల్ల దురభిప్రాయంకలుగకుండా వుండేనిమిత్తము ఈ వివరాలనుఇవ్వడానికి యత్నించాను. ఇదువ ఒక మంత్రులు, ఉన్నతవుద్యోగుల్లో వున్నవారి బంధువులు సన్నిహితులకు ఇతరులవలె న్యాయంగా అభిరోమార్గాలు లేవా అనే ప్రశ్న ఉదయిస్తున్నది."

డా॥ దివాకర్ల వేంకటావధానికి సత్కారం

హైదరాబాద్, ఆగస్టు 18: ఆర్థర్ డేవిడ్ వెంకటావధాని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యక్షులుగాను, అధ్యాపకులుగాను నియుక్తులైన సందర్భముగా నిన్న బుధవారం సాయంత్రం ఆంధ్రసారస్వత పరిషత్ భవనంలో వివిధ సాంస్కృతిక సంస్థల పక్షాన సత్కారం జరిగింది. అధ్యాపకుడుగా పనిచేయడంగా, ఉత్పత్తిదాయకమైన వ్యక్తిగా పరిణమించిందని విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ అప్పలస్వామి లోగడ తెలిపారు. ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షులు శ్రీ కపిలవాయి లింగమూర్తి మాట్లాడుతూ, ఆయన పరిశోధకుడుగా, అధ్యాపకుడుగా, రెండవ మైకెల్‌స్కాట్‌లుగాని, యీ సర్వత్రా పేర్కొనవచ్చు.

1956 నుంచి నాగరాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న యీ మనస్తాపకరమైన పరిణామాన్ని తుదముట్టించాలని ఈశ్వరప్రార్థనలు వాడు మనస్ఫూర్తిగా కోరుతున్నాడనటానికి యీ యుద్ధవిరమణ ఒప్పందం తార్కాణంగా పరిగణించబడుతున్నది.

ఈ యుద్ధవిరమణ ఒడంబడికలోని నిబంధనలు యింకా అందకపోయినప్పటికీ, శాంతి రాయబారాలబృందం కృషిఫలితంగా, నాగరాష్ట్రంలో కొనసాగుతున్న దౌర్జన్యపర్యవసానం తాత్కాలికంగానైనా సర్దుబాటు అవుతున్నందుకు తెరిసిగా ఉంది.

నాగరాష్ట్రంనుంచి ఎన్నికైన లోక్‌సభ సభ్యుడు స్వర్గీయ ప్రథానమంత్రి శ్రీ నెహ్రూ యొక్కమాజీ పార్లమెంటరీ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. పి. జమీర్, మాట్లాడుతూ భారతప్రభుత్వం, యీ సమస్యను యిప్పుడు మర్మంతేవి మనస్సుతో పరిశీలించి, నాగప్రజల పిసలైన ఆశలు, ఆశయాలు సఫలం అయ్యేటట్లు చూడాలని అన్నారు.

నాగ దౌర్జన్యవాదులు, యుద్ధవిరమణ ప్రతిపాదనకు అమోదించారన్న వర్తమానాన్ని, నాగరాష్ట్ర శాంతి రాయబారబృందం సభ్యుడు రెవరెండ్ మైకేల్‌స్కాట్, ప్రభుత్వానికి నేడు అందజేశారు. కోహిమాకు సుమారు 40 మైళ్లదూరంలో ఉన్న జెసామీ పట్టణంలోని ఎలేజా అనే ఒక అజ్ఞాత స్థలంనుండి అయిన నేడు కోహిమాకు చేరుకున్నారు.

కోహిమాకు రావటంతోనే శ్రీ స్కాట్ నాగరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ షీలూ అవేను ముఖ్య కార్యకర్తలను కలుసుకొని, అజ్ఞాతంగాఉన్న నాగవాదులు, ప్రభుత్వం యొక్క యుద్ధవిరమణ ప్రతిపాదనను అమోదించి, ప్రభుత్వంతోనున్న ప్రచారం, అన్ని రకాల విధ్వంసకార్యములు కట్టిపెట్టటానికి అంగీకరించిన సంగతిని తెలియజేశారు.

శ్రీ స్కాట్ తరువాత కోహిమాలో ఒక ప్రకటనచేస్తూ, తాను నిన్న ఒక రహస్య స్థలంలో కలుసుకున్న అజ్ఞాత నాగవాదులు అమోదించిన తేదీవాటికి విధ్వంసక చర్యలను నిరసించబడినదిగా, పొరుగు రాష్ట్రమైన మణిపూర్‌లో నూ, అన్ని ప్రాంతాల్లోనుగల తమ కేంద్రాలకు సత్వర ఉత్తరువులు పంపుతున్నట్లు హామీ యిచ్చారన్నారు.

తమ అధీనంలోఉన్న కేంద్రాలన్నీ యుద్ధ విరమణ ఒడంబడికను అక్షరాలా పాటించేటట్లు తామే కట్టడి చేస్తామనిగూడా యీ అజ్ఞాత వాదులు తనకు మాట యిచ్చి ఉన్నారని శ్రీ స్కాట్ తెలిపారు.

నాగరాజధానిలో హర్షం

యుద్ధవిరమణ ప్రతిపాదనను అజ్ఞాత నాగులు ఆమోదించారన్న వార్త, నాగరాష్ట్ర ముఖ్య పట్టణమైన కోహిమాకు గొప్పఊరట కలిగించింది. దౌర్జన్యవాదుల చర్యలమూలంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు అస్తవ్యస్తమై యిప్పటికి దాదాపు ఒక దశాబ్దంగా రాత్రిళ్లు కర్ఫ్యూ అమలు జరుగుతున్నది.

సుమారు నాలుగులక్షల మంది ప్రజలు, రాత్రిళ్లు ఏడుగంటలు దాటిన తరువాత వీధుల్లో స్వేచ్ఛగా తిరుగాడటానికి వీల్లేకుండా ఉంది. కోహిమాలోని ఒకే ఒక సినిమా హాలు సాయింత్రం ఆటలనుమాత్రం ప్రదర్శిస్తున్నది.

కైలుస్టేషన్ అయిన విమాపూరి మొదలుకొని జనాభాకు ఆహార, శక్తివర స్థలములు, శకటదళాలమీద రవాణా కావలసి ఉంది.

వందన సమర్పణ దినం

యుద్ధవిరమణ ఒడంబడికను పురస్కరించుకొని ఒక రోజును వందన సమర్పణ దినంగా పాటించాలని నాగరాష్ట్ర అధికారులు నిర్ణయించారు.

1940 నుంచి నాగులలో అశాంతి

షిల్లాంగ్, ఆగస్టు 19: నాగులు ఒకే తెగగా బ్రిటిష్ వారికి పూర్తిగా లోబడి ఉండలేదు. సరిహద్దుప్రాంతాలు ఖచ్చితమైన ప్రభుత్వ పాలనలో ఎన్నడూ ఉండనేదే కాదు. అప్పుడప్పుడు చెలరేగుతూవచ్చిన తిరుగుబాటు దర్యాప్తు బలప్రయోగాలతో అణచివేయవలసి వచ్చేది నాగరాష్ట్రంలో యీ రకమైన రాజకీయ అశాంతి 1940 నుంచీ ఉంటూనే ఉంది.

1942 ఆరంభంలో ప్రస్తుత రాయబార వర్గం భారతదేశానికి వచ్చినప్పుడు విద్యావంతులైన నాగుల ప్రతినిధివర్గం బాటి, ఒక ప్రత్యేకమైన స్వయంప్రతిపత్తి ప్రతిపాదనను కోరుతూ ఒక విజ్ఞాపనను సమర్పించి ఉంది.

మద్రాస్, ఆగస్టు 19: తిరుపతి గోడుగుల ఉత్సవం 20 వ తేదీన మైలాపూర్, గాంధీనగర్‌లో జరుగుతుంది.

నాగరాష్ట్రంలో శాశ్వత శాంతికి ప్రాతిపదిక

యుద్ధవిరమణ ప్రతిపాదనకు విద్రోహనాయకుల ఆమోదం: సెప్టెంబర్ 6 నుంచి అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18:

నాగరాష్ట్రంలో యుద్ధవిరమణకు ప్రభుత్వంచేసిన ప్రతిపాదనను, అజ్ఞాతంగా వున్న నాగదౌర్జన్యవాదులు ఆమోదించారు. సెప్టెంబర్ 5-6 అర్ధరాత్రినుంచి అమలుజరుగనున్న యీ యుద్ధవిరమణ ఒప్పందమే మూలంగా, నాగరాష్ట్రంలో శాశ్వతశాంతిని నెలకొల్పటానికి ఉద్దేశించబడిన ప్రాథమిక చర్చలకు మార్గం యిచ్చాడు సుగమమైంది.

ప్రభుత్వ సూచనను బట్టి బయటపడ్డ నాగదౌర్జన్యవాదులు సెప్టెంబర్ 6 నాటికల్లా ఆయుధాలు అప్పగించవలసి వుంటుందని తెలుస్తున్నది. నాగరాష్ట్రముఖ్యమంత్రి శ్రీ షీలూ అవేను, ఆదివారం ఉన్నతాధికారులతో జరిపిన సమావేశంలో యీ శాంతి చర్చల్ని పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తున్నది. శాంతిసమితిని స్థాపించి నట్టు రాయబారబృందంగాని, లేక దౌత్యవేత్తలు. యుద్ధవిరమణ సభ్యుల శ్రీ బాలిజ, రెవరెండ్ మైకేల్‌స్కాట్‌లుగాని, యీ చర్చల్లో పాల్గొనవచ్చు.

1956 నుంచి నాగరాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న యీ మనస్తాపకరమైన పరిణామాన్ని తుదముట్టించాలని ఈశ్వరప్రార్థనలు వాడు మనస్ఫూర్తిగా కోరుతున్నాడనటానికి యీ యుద్ధవిరమణ ఒప్పందం తార్కాణంగా పరిగణించబడుతున్నది.

ఈ యుద్ధవిరమణ ఒడంబడికలోని నిబంధనలు యింకా అందకపోయినప్పటికీ, శాంతి రాయబారాలబృందం కృషిఫలితంగా, నాగరాష్ట్రంలో కొనసాగుతున్న దౌర్జన్యపర్యవసానం తాత్కాలికంగానైనా సర్దుబాటు అవుతున్నందుకు తెరిసిగా ఉంది.

నాగరాష్ట్రంనుంచి ఎన్నికైన లోక్‌సభ సభ్యుడు స్వర్గీయ ప్రథానమంత్రి శ్రీ నెహ్రూ యొక్కమాజీ పార్లమెంటరీ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. పి. జమీర్, మాట్లాడుతూ భారతప్రభుత్వం, యీ సమస్యను యిప్పుడు మర్మంతేవి మనస్సుతో పరిశీలించి, నాగప్రజల పిసలైన ఆశలు, ఆశయాలు సఫలం అయ్యేటట్లు చూడాలని అన్నారు.

నాగ దౌర్జన్యవాదులు, యుద్ధవిరమణ ప్రతిపాదనకు అమోదించారన్న వర్తమానాన్ని, నాగరాష్ట్ర శాంతి రాయబారబృందం సభ్యుడు రెవరెండ్ మైకేల్‌స్కాట్, ప్రభుత్వానికి నేడు అందజేశారు. కోహిమాకు సుమారు 40 మైళ్లదూరంలో ఉన్న జెసామీ పట్టణంలోని ఎలేజా అనే ఒక అజ్ఞాత స్థలంనుండి అయిన నేడు కోహిమాకు చేరుకున్నారు.

కోహిమాకు రావటంతోనే శ్రీ స్కాట్ నాగరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ షీలూ అవేను ముఖ్య కార్యకర్తలను కలుసుకొని, అజ్ఞాతంగాఉన్న నాగవాదులు, ప్రభుత్వం యొక్క యుద్ధవిరమణ ప్రతిపాదనను అమోదించి, ప్రభుత్వంతోనున్న ప్రచారం, అన్ని రకాల విధ్వంసకార్యములు కట్టిపెట్టటానికి అంగీకరించిన సంగతిని తెలియజేశారు.

శ్రీ స్కాట్ తరువాత కోహిమాలో ఒక ప్రకటనచేస్తూ, తాను నిన్న ఒక రహస్య స్థలంలో కలుసుకున్న అజ్ఞాత నాగవాదులు అమోదించిన తేదీవాటికి విధ్వంసక చర్యలను నిరసించబడినదిగా, పొరుగు రాష్ట్రమైన మణిపూర్‌లో నూ, అన్ని ప్రాంతాల్లోనుగల తమ కేంద్రాలకు సత్వర ఉత్తరువులు పంపుతున్నట్లు హామీ యిచ్చారన్నారు.

తమ అధీనంలోఉన్న కేంద్రాలన్నీ యుద్ధ విరమణ ఒడంబడికను అక్షరాలా పాటించేటట్లు తామే కట్టడి చేస్తామనిగూడా యీ అజ్ఞాత వాదులు తనకు మాట యిచ్చి ఉన్నారని శ్రీ స్కాట్ తెలిపారు.

నాగరాజధానిలో హర్షం

యుద్ధవిరమణ ప్రతిపాదనను అజ్ఞాత నాగులు ఆమోదించారన్న వార్త, నాగరాష్ట్ర ముఖ్య పట్టణమైన కోహిమాకు గొప్పఊరట కలిగించింది. దౌర్జన్యవాదుల చర్యలమూలంగా రాష్ట్రంలో శాంతిభద్



బరోని నూనెశుద్ధికర్మాగారం ప్రాజెక్టు స్థలంవద్ద ఫ్యాక్టరీనిర్మాణం చురుకుగాసాగుతున్నది. త్రేను ఒకటి. ఫ్యాక్టరీ సామాగ్రిని గుడ్సువాగన్‌లనుంచి క్రిందికి దించటం చిత్రంలో చూడవచ్చు.

పశ్చిమ గోదావరిలో సాంద్ర వ్యవసాయం

రైతులకు విరివిగా ఋణాలు: రాష్ట్ర స్థాయి సమన్వయ సంఘ సమావేశంలో తీర్మానాలు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 14: వచ్చే దాళ్వాపంట తరుణంలో ఎరువుల నిమిత్తం రైతులకు ఇప్పటికంటే విరివిగా ఋణాలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని సాంద్ర వ్యవసాయ పథకం తాలూకు రాష్ట్ర స్థాయి సమన్వయసంఘసమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ ఎం. టి. రాజు (రెవెన్యూ బోర్డు మొదటి సభ్యుడు) అధ్యక్షత వహించారు. భూమిలేని కవులుదార్ల విషయంలో కూడా ఋణాలు యివ్వవలసిందిగా సహకార శాఖను ఆదేశిస్తూ ఈ సంఘంవారిదివరలో చేసిన తీర్మానమును సహకార శాఖవారు అమలులోకి తీసుకరాలేదని కూడా సమావేశంలో విశదం చేయబడినది.

కనీసం వచ్చే రెండవ (దాళ్వా) పంట తరుణానికైనా ఈ లోపాలన్నీ సహకారశాఖవారు సర్దుబాటు చేయవలెనని ఈ విషయంలో ఎప్పటికప్పుడు సంప్రతింపులుచేసే నిమిత్తం జిల్లా కలెక్టరు, ప్రాజెక్టు నిర్వహణాధికారి రిజర్వు బ్యాంకు ప్రతినిధి, సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రారు, సాంద్ర వ్యవసాయ పథకం తాలూకు డిప్యూటీ రిజిస్ట్రారు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా మార్కెటింగ్, ఫెడరేషనుల అధ్యక్షులు కలసి ఒక ఉప సంఘాన్ని నియమిస్తూ తీర్మానం చేశారు. భూమిలేని కవులుదార్లను రుణ సహాయంచేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తనవద్ద నున్న ఐ. ఎం. ఎస్. నిధి నుండి రు. 50 లక్షలు ఈ జిల్లాకు కేటాయించవలెనని ఈ మొత్తంనుండి బ్లాకు నిర్వహణాధికారుల ద్వారా తలా 1 కి 750 లకు మించకుండా, భూమిలేని కవులుదార్లకు రుణాలు యిచేందుకూ తీర్మానింపబడింది.

పంటల తెగుళ్ల నివారణ విషయంలో సాంద్ర వ్యవసాయపథకం తాలూకు అధికారులు పూర్తి బాధ్యత వహించాలనీ, ఎంత కృషి చేసినా, ఎన్ని ఎరువులు వేసినా పంట తెగుళ్లను నిరోధించని ఎడల అంతా నిష్ప్రయోజనమవుతుందని శ్రీ రాజు అన్నారు. సాంద్ర వ్యవసాయ పథకం తిరవునే జిల్లాలోని రైతులను కావలసిన పంట తెగుళ్ళ నివారణ ఔషధములన్నింటినీ నిల్వచేసి, సగం ధరలకే రైతులకు సరఫరా చేసేందుకు ఇందు నిమిత్తం 5, 6 లక్షలు కేటాయించేందుకూ నిర్ణయింపబడినది: రైతులకు సగం ధరలకు మందులు చల్లు స్ప్రేయర్లు సరఫరా చేసేందుకు మరో 5 లక్షలు కోరుటకు తీర్మానించారు.

జిల్లాలో పంట తక్కువనాసండే ప్రాంతాలను నిర్ణయించి, అక్కడ పంట హామీ చేసేందుకు చర్యలు తీసికొనే పథకం సందర్భంలో, జిల్లా కలెక్టరు ఆ ప్రాంతాలను స్వయముగా పరిశీలించి, అక్కడ ఈ కార్యక్రమం కొనసాగించేందుకు అవసరమైన అదనపు సిబ్బందిని, జిల్లాలో ఇతర ప్రాంతములనుండి బదిలీ చేయాలని కోరడమైనది.

వచ్చే రెండవ పంట తరుణంలో ముందుగా పాగుచేసే ప్రయోగాత్మక పథకాన్ని (జనవరి మొదటివారంలోనే పూర్తిచేయడం) జిల్లాలో 10,000 ఎకరాలలో అమలు జరపడానికి నిర్ణయించడమైనది. ఇందుకు నీరు సరఫరా ఏర్పాట్లు చేయవలసిందిగా సూపరింటెండింగ్ ఇంజనీరును కోరడమైనది. ఈ నీరు సరఫరా మార్చి 15 తరువాత నిలిపివేయబడుతుందని కూడా తెలుపబడినది.

మురుగు కాలువల మరమ్మతుశాఖవారికి ఇటవలనే స్వాధీనం చేయబడిన వందల కొలది రెవెన్యూ శాఖవారి మురుగు కాల్వ మరమ్మతు విషయం దర్యాప్తు చేసేందుకు మరో రెండు సబ్—డివిజన్లు ఏర్పాటు చేయబడ్డాయనీ శ్రీ వరదాచారి తెలిపారు.

గత రెండవపంట విషయంలో జిల్లాలో సగటుపంట, ముందు సంవత్సరానికన్న తగ్గుదల కన్పడిందని తెలియవచ్చబడింది. దీనికి కారణములేవో వానిని సరిచేయు విధానములను గురించీ, అధికారులు దర్యాప్తుచేసి తెలియపర్చాలనీ, వచ్చే డిసెంబరు 15 మొదలు ఫిబ్రవరి 15 వరకూ ప్రతిరోజా జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఉమ్మెంగ్రత, గాలిరో తేలు మొదలైనవాని విషయమై సరియైన లెక్కలు తయారు చేయవలసినదనీ, జిల్లాలో గత సంవత్సరము, ఈ సంవత్సరమూ ప్రథమపంట తరుణంలో ఎరువుల వాడకం విషయమై వివరాలు యివ్వవలసిందిగా అధికారులు ఆదేశించడమైనది.

రాష్ట్ర వార్తలు

ఏలేరు ప్రాజెక్టు

అమలుకు 4 పంచాయతీల విజ్ఞప్తి

కాకినాడ, ఆగస్టు 15: ఏలేరు వరదలవల్ల చాలా గ్రామాలు ముంపుకు దెబ్బ తినకుండా ఏలేరు ప్రాజెక్టును వెంటనే అమలు జరిపించవలసినదిగా—పండూరు, నేమాం, పెనుమర్తి, తమ్మవరం పంచాయతీలవారు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 12 వ తేదీన పండూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు డా. రావ్. కె. వేపా ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలోనే పై విజ్ఞప్తి చేయడమైనది. సభకు శ్రీ రేమెళ్ల తిరుపతిరావు అధ్యక్షత వహించారు. ఆరోగ్య కేంద్రానికి శ్రీ మంగయ్య 2 ఎకరాల భూమిని శ్రీ బావిట్ట అబ్బాయి రు. 10 వేలు వారాశంగా ఇచ్చారు. (స్వ. వి.)

నెల్లూరు 3వ తరగతి తపాలాఉద్యోగుల సంఘం

నెల్లూరు, ఆగస్టు 17: అఖిలభారత 3 వ తరగతి తపాలా శాఖఉద్యోగులసంఘం, నెల్లూరు విభాగంవారు ఇటీవల శ్రీ టి. జయయ్య అధ్యక్షతన సమావేశమై, క్రిందివారిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు: శ్రీయుతులు ఆర్.వి. రాజశేఖరమ్ (అధ్యక్షుడు), ఎన్. జయరామారావు, కె. సుబ్రహ్మణ్యం (ఉపాధ్యక్షులు) ఎన్. బాలశంకర్ (కార్యదర్శి) కె. రంగనాయకులు, కె.ఎన్. సింగ్, డబ్ల్యు. రాజగోపాల్ (స.కార్యదర్శులు) ఎం. శ్రీనివాసరావు (స. కోశాధికారి), ఆర్. రామకృష్ణారావు (సకోశాధికారి) వి. వసంతరావ్‌పంత్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ) (స్వ. వి.)

కాందిశీకుల వైఖరి

విశాఖపట్నం, ఆగస్టు 15: ఇక్కడికి వచ్చిన బర్మా కాందిశీకులు తమతమ ఊళ్లకు పోకుండా ఇక్కడ తాత్కాలిక శిబిరంలోనే తిష్ట వేసినందున—వీరి విషయంలో అధికారులకు ఒకసమస్యగా తయారైనట్లు తెలుస్తోంది. ఇలా ఉన్నవారు ప్రస్తుతం జిల్లాలో సుమారు 900 మందికిపైగా ఉన్నారని తెలుస్తోంది. కొద్ది రోజుల్లో మరొక నౌకలో మరికొంత మంది కాందిశీకులు బర్మానుండి ఇక్కడికి వస్తారు. అందుచేత ఇక్కడున్న కాందిశీకులు తమ పూర్వులకు పోకుంటే, వచ్చే కాందిశీకులకు తాత్కాలిక వసతి కల్పించడం కూడా కష్టమవుతుంది. (స్వ. వి.)

ధాన్యం సరఫరాకు కలెక్టరు హామీ

కాకినాడ, ఆగస్టు 17: ప్రభుత్వ ఉత్తర్వుల పరిశీలించి, తగు రీతిని ధాన్యసేకరణ చేసే మిల్లర్లకు, టోకు వర్తకులకు సరఫరా చేయగలమని జిల్లా కలెక్టరు డా. రావ్‌కె. వేపా ఇటవల ఇక్కడ జరిగిన జిల్లా ఆహార సంఘ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

కాకినాడ, రాజమండ్రి పట్టణాలలో చౌక డిపోల సంఖ్య 25 వరకు పెంచడానికి ప్రయత్నిస్తామని కలెక్టరు తెల్పారు. (స్వ.వి.)

అమలాపురం తాలూకా మిల్లర్ల సంఘం

అమలాపురం, ఆగస్టు 17: ఇటీవల శ్రీ డి. బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన పై సంఘ సమావేశంలో క్రిందివారిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు: శ్రీయుతులు సంజూరి గంగాధరరావూరావు (అధ్యక్షుడు), నూకల సుబ్బారావు (ఉపాధ్యక్షుడు), భద్రదేవి (కార్యదర్శి), జంపన సుబ్బరాజు (స.కార్యదర్శి) (స్వ. వి.)

కొండపల్లిలో ఓషధీవనము

కొండపల్లి, ఆగస్టు 17: ఇక్కడి ఆనందాశ్రమంలో ఓషధీ ఉద్యానవనానికి గత బుధవారం శ్రీ కపిల వాయి గణపతి శాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ నోరి వేంకటేశ్వర శాస్త్రి అధ్యక్షత వహించారు.

ఐనవోలులో కలరా

వరంగల్లు, ఆగస్టు 15: ఇక్కడికి 6 మైళ్లదూరాన ఐనవోలు గ్రామంలో వాంతులు, విరేచనాలవడం ఫలితంగా ముగ్గురు మరణించారు. ఆరోగ్యశాఖాధికారులు వచ్చి కలరా నిరోధక చర్యగా ప్రజలకు సూచనలు చేస్తున్నారు.

కృష్ణాజిల్లా గీత పారిశ్రామికుల విజ్ఞప్తి

బందరు, ఆగస్టు 17: కృష్ణా జిల్లా గీత పారిశ్రామికులు ఇటీవల శ్రీ ఆంకెం వెంకటపతి అధ్యక్షతన సమావేశమై, క్రింది విధంగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

"పరిశ్రమలకు వినియోగించగలిగిన తీపి కల్లు (నీరా)ను పానీయంగా వాడేందుకు సాయంత్రం 6 గంటల వరకు అమ్మేందుకు వీలుగా నిబంధనలు మార్పు చేయాలి. తీపి కల్లు నీరాలను ప్రొహిబిషన్ కేసులుగాగాక అబ్కారీ చట్టం ప్రకారంజిల్లా మద్యనిషేధ అధికారి కాంపౌండ్ చేసే పద్ధతిని అమలు పరచాలి. దుకాణాదార్లు ఎలాటి ఎగుమతి లేకుండా అరగ్యాలను తీపికల్లు ఇండ్లకు తీసుకపోయేందుకు అనుమతించాలి. తీపికల్లు దుకాణాలను విడివిడిగా పాటకు పెట్టాలి. తాటి చెట్టు రు. 5 లు, ఈత చెట్టుకు రు. 4 లు గా రైతన్నకు రుసుము తగ్గించి రుసుమును రెండు దఫాలుగా వసూలు చేయాలి. ప్రభుత్వం తాలూకు ఈత చెట్లను స్థానికసంస్థల చెట్లను ఆయా శాఖల అధికారుల అనుమతి లేకుండా ఆయా శాఖల లెక్కలలో చెట్లమెహతర్లు కట్టుటకు అనుమతించాలి. తీపికల్లు పాటదారులకు ఎలాంటి అమ్మకం పన్ను, ఆదాయపు పన్నులు వర్తింపచేయరాదు. అడవుల చట్టం క్రింద అన్ని తాటి ఈత చెట్లను జాతీయం చేయాలి. గీత పారిశ్రామికుల సంక్షేమార్థం అనుభవజ్ఞులైన వారితో సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

జాదగాళ్లకు జరిమానాలు

విజయనగరం, ఆగస్టు 17: ఫస్టుక్లాస్ మెంచి మేజిస్ట్రేటు శ్రీ బి. నారాయణరావుగారు ఇటీవల 67 మంది జాదగాళ్లకు జరిమానాలు విధించారు. ఒకరికి మాత్రము 25 రూపాయల తక్కిన వారికి ఒక్కొక్కరికి రు. 10 చొప్పున జరిమానా విధించారు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. ఉమామహేశ్వరరావు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. శ్రీరామరత్న, సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. వెంకటపతి గార్ల సహాయంతో ఇక్కడికిసమీపంలోని ద్వారపూడి గ్రామంలోని ఒక జాదగృహం పై ఈ నెల 12 వ తేదిన దాడి చేసి పై 67 మందిని అరెస్టు చేసి, వారిపై కేసు పెట్టారు.

విజయనగరంలోని సుద్దవీధిలో ఈ నెల 11, 12 తేదీలలో పోలీసులు దాడి జరిపి, జాదగాళ్లపై కేసు పెట్టారు. (స్వ.వి.)

స్నేహా బాలికోన్నత పాఠశాల ప్రారంభోత్సవం

గూడూరు, ఆగస్టు 12: వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘాధ్యక్షులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి చే నూతనముగా స్థాపించబడిన 'పండిత జవహర్‌లాల్ నెహ్రూ బాలికోన్నత పాఠశాల (వాకాడు) కు శ్రీ అనంసంజీవరెడ్డి ఈ దినం ప్రారంభోత్సవం చేశారు. సమావేశమునకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాల హెడ్మాస్టరు రిపోర్టును చదివారు, శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు ముచ్చటగొల్పు సాంకేతికంగా ఉపన్యసించారు. నెల్లూరు సాంఘిక సేవా సంకల్పం పూర్ణరూపం పొందగలదని నివేదించారు: పూజాబృత్యం—కోలాటం—గీతాలిసయనం ఇంద్రధనుస్సు నృత్యం— వ్యాయామ ప్రదర్శనలు జరిగినవి. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ బి. స్వామిదాసు ప్రసంగించారు. శ్రీ అనంసంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీ బాలకృష్ణారెడ్డిగారి సేవాదక్షతను శ్లాఘిస్తూ తాను ఎల్లప్పుడు ఏ సహాయం చేయడానికైనా సిద్ధమే నన్నారు. శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రజాసేవలో అవసరకార్యకరులను నిరర్థకులో సహకరించడం మానాలని ధర్మమన్నారు. ప్రధానోపన్యాసకులు హెడ్మాస్టరు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి సందర్భోచితముగా ప్రసంగించారు. ఆయన సమర్పణం చేశారు.

బాపూజీ నాట్య కళామందిర్

విజయనగరం, ఆగస్టు 14: బాపూజీ నాట్య కళామందిర్ అనే పేర ఒక నూతన సాంస్కృతిక సంఘాన్ని ఇక్కడ స్థాపించారు. మొన్న శ్రీ డి. సాల్టబౌమ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ డి.వై. సంపత్‌కుమార్ ఈ సంస్థకు ప్రారంభోత్సవం గావించారు. ఎల్.టి. కాలేజ ప్రిన్సిపల్ శ్రీరంగం నారాయణరావు ఈ సభలో ప్రసంగించారు. ఈ సంఘానికి శ్రీ రంగం నారాయణరావు అధ్యక్షులుగా, శ్రీ ఒమ్మి. రామకృష్ణయ్య కార్యదర్శిగా ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (స్వ. వి.)

రైచూర్ జిల్లాలో కలరా

507 మంది మృతి

రాయ్‌చూర్, ఆగస్టు 14: రాయ్‌చూర్ జిల్లాలో జూన్ 10 వ తేదీనుండి ఇప్పటివరకు 1192 మందికి కలరా సోకింది. వీరిలో 577 మంది మరణించారు. గంజహల్లి, గణదాల్, రాయ్‌చూర్ పట్టణానికి చుట్టువట్ల ఉన్న గ్రామాలలో కలరా ఉధృతంగా ఉంది.

గుల్బర్గాలోని సావిన్‌పురా ప్రాంతంలో గతవారం 35 మందికి కలరా సోకగా 8 మంది మరణించారు.

నెల్లూరు జిల్లాలో మెట్టపైర్ల నష్టం

వందలకొలది ప్రజల వలస

నెల్లూరు, ఆగస్టు 18: నెల్లూరు జిల్లాలోని కనిగిరి, ఉదయగిరి తాలూకాలలో సకాలంలో వర్షములు కురియనందున త్రాగుటకు నీళ్లులేని అకాలంలో వర్షము పడినందున 20 వేల యకరాలలో వేసిన మెట్టపైరు చెడిపోయినట్లు, వందలకొలది ప్రజలు వలస పోతున్నట్లు వెలిగొండ్ల సమితి అధ్యక్షులు శ్రీ సి. పిచ్చిరెడ్డి, శాసనసభ్యులు శ్రీ పులి వెంకటరెడ్డి ద్వారా తెలుసున్నది. ఈ పరిస్థితిని వీరు ప్రభుత్వానికి కూడా తెలియజేశారు.

కేరళకు బియ్యం రవాణాపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శ్రద్ధ

అవసరమైతే ప్రత్యేకాధికారాలు వినియోగం: కేరళ మంత్రి వెల్లడి

తిరువేంద్రం, ఆగస్టు 18: ఆంధ్రప్రదేశ్‌లోని బియ్యంమిల్లు యజమానులు కేరళ వర్తకులకు ప్రకటించబడిన ధరలకు బియ్యం విక్రయించేట్లు చూడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలెక్టర్‌లకు, పౌరసరఫరాశాఖకు ఆదేశాలు జారీచేసిందని కేరళ ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఇ. పి. పౌలోస్ నేడు ఇక్కడ చెప్పారు.

కేరళ పౌర సరఫరాలశాఖ అసిస్టెంట్ కమీషనర్ ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లోని కోస్తాజిల్లాలలో పర్యటిస్తూ కలెక్టర్లను, పౌర సరఫరాలశాఖ స్థానిక అధికారులను' బియ్యం మిల్లుయజమానులను కలుసుకుని మాట్లాడుతున్నారనీ, కేరళకు బియ్యంరవాణా అయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నారనీ కూడ విలేఖరులకు తెల్పారు.

కేరళకు బియ్యం నిల్వల రవాణా విషయమై ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాలతో సమాలోచనలు జరిపి శ్రీ పౌలోస్ ఇక్కడకు తిరిగివచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లోని బియ్యం మిల్లు యజమానులు తమను అధిక ధరలు కోరలని కేరళ వర్తకులు ఫిర్యాదు చేస్తున్నట్లు శ్రీ పౌలోస్ చెప్పారు. మిల్లు యజమానులు ఇట్లా అధిక ధరలు అడుగుతూనే ఉంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైనచర్యలు తీసుకోవలసి ఉంటుందనీ, కేరళకు బియ్యం నిల్వలు సక్రమంగా పంపవలసిందని ఉత్పత్తిదారులను వత్తిడిచేసేందుకు అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రగు తగిన చర్యలు తీసుకోవడానికి సంసిద్ధంగా ఉన్నదన్నభావం తమకు కలిగిందనీకూడా ఆయన అన్నారు.

వంటచెరకు కొరత నివారణకు అడవులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: వంటచెరకుగా పనికి వచ్చే చెట్లలో ఏవి త్వరగా పెరుగుతాయో వాటిని నాటడానికి, పెంచడానికి, ఒక కార్యక్రమాన్ని వెంటనే రచించే నిమిత్తం ఒక సాంకేతిక బృందాన్ని ప్రణాళికా సంఘం నియమించింది.

వచ్చేపదేండ్లలో దేశంలో వంటచెరకుకొరతకు గురికాకుండా ఉండాలంటే ఇట్టి కార్యక్రమం చాలా అవసరమయినదిగా భావించబడింది. దేశంలో వాడకం చేసే మొత్తం ఇంధన సాధనంలో 40 శాతంవరకు వంట చెరకే వినియోగమవుతున్నదని అంచనా వేశారు.

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ అధ్యక్షతన వారాంతంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో గ్రామ, జిల్లా స్థాయిలలో అడవుల పెంపకం ప్రస్తుత ప్రణాళిక కాలంలోను నాలుగవ ప్రణాళికలోను, ఒక క్రమపద్ధతిలో జరిపించడం గురించి చర్చించారు.

త్వరగా పెరిగే చెట్లనుగ్ లక్షల ఎకరాల, ప్రాంతంలో వచ్చే పదేళ్లలోను నాటాలని సాగులాయకు బంజర్లను, పచ్చిక పైదానాలను ఇందుకు ఉపయోగించాలని తాత్కాలికంగా నిర్ణయించబడింది. ఇలా పెంచడానికి ప్రాంతాలను నిర్ణయించే నిమిత్తం రెవెన్యూ, అటవీ, వ్యవసాయశాఖలకుచెందినముగ్గురుబిల్లాస్థాయి ప్రతినిధుల బృందాలను నియమించాల్సిందిగా సమావేశం సిఫార్సు చేసింది. అటవీశాఖ ఈ నాటడానికి సాంకేతికంగా బాధ్యత వహిస్తుంది. నాటి పోషణ సంచాలకులకు పదిలో పాటికి కూడా కొంత ఆదాయం ఉండగలదని భావించబడింది.

నెల రోజులలోగా ఈ సాంకేతిక బృందం నివేదిక అందుతుంది. అప్పుడు ఈ కార్యక్రమాన్ని ప్రణాళికా సంఘంఖాయం చేస్తుంది.

కాంగోకు మరికొన్ని అమెరికా విమానాలు

వాషింగ్టన్, ఆగస్టు 18: కాంగో ప్రభుత్వానికి అమెరికా బి-26 రకం విమానాలను "కొన్నింటిని సరఫరాచేస్తుందని అమెరికాకాంగో శాఖవారు ప్రకటించారు.

కాంగోలో అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకు ఇవి వినియోగం కాగలదని ఈశాఖ తెలియజేస్తున్నది.

శతాధికవృద్ధుని మృతి

ఏలూరు, ఆగస్టు 18: ఏలూరు తాలూకా కైకరం వాస్తవ్యులు శ్రీ శానం శేషయ్య (104) ఈ నెల 2 వ తేదీన నిర్యాణం చెందారు. వారికి ఇద్దరు కుమారులు, 4 గురు మనుమరాళ్లు, 29 మంది మనుమలు, 65 మంది మునిమనుమలు, మనుమరాళ్లు కలరు. శ్రీ శేషయ్య రెండవభార్య వయస్సు 67 సంవత్సరాలు. (స్వ. వి.)

కొత్త విధంగా తయారైన

సన్‌లైట్

అధిక కాంతిగా ఉతుకుతుంది!

కొత్త విధంగా తయారైన సన్‌లైట్‌కు సరికొత్త కాగితపు మూత: సుందరమైన కొత్త ఆకారంగలదు! అంతేగాక .. దాని 'అధిక కాంతిగా చేసే శక్తి' ఉతుకుతుకునకూ మీ బట్టలను అతి కాంతిగా చేస్తుంది.

అధిక తెల్లగాను, అధిక కాంతిగాను ఉతుకుతుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

S. 36-150 TEL

స్నేహితులకు నమస్కారాలు! మీ ఫిలిప్స్ రేడియో డీలరునినేను!



పరిచయాన్ని పొందండి సరిక్రొత్త ఫిలిప్స్

ట్రాన్సిస్టర్ ఏస్

ఈ విశిష్ట నోవోసోనిక్ లక్షణాలు ట్రాన్‌సిస్టర్ రేడియోల శ్రేణిలో దీనిని ఉత్తమమైనదానినిగా చేస్తాయి.

- సులభంగా స్టేషనులను గ్రహించడానికి డాష్ బోర్డు డయలు.
- అధునాతనమైన 'లో లైన్' క్యాబినెట్.
- 2 హై-ఎఫిషెన్‌సీ లౌడ్‌స్పీకరులు రంగన్నల వైభవాన్ని కలిగిస్తాయి.
- ప్రత్యేకమైన పుష్ బటన్ టోన్ కంట్రోలులు మరియు దానంతటదే వదులుకునే స్విచితో డయల్ లైట్.
- పార్టు మరియు మిడియమ్ వేవు శబ్దగ్రహణానికి రెంటికి లోపల నిర్మింపబడిన బిల్టిన్ ఏరియల్‌లు.

ఎంతటి స్వర విశిష్టత! ఎంత మంచి పెట్టుబడి!

మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి. సరియైన రేడియో సెట్‌ను తీసుకొని మంచి ప్రతిఫలాన్ని పొందడానికి ఇతడు మీకెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తాడు. ప్రతి ఫిలిప్స్ డీలర్ దగ్గర ఫిలిప్స్ ప్యాకరీలో తర్వీదు పొందిన శాస్త్రజ్ఞులుంటారు. నమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

మోడల్: బి5సిఎ39టి
9 వోల్టులబ్యాటరీకి 7 ట్రాన్ సిస్టర్లు+2డయోడులు.
4 వేవు బ్యాండులు. ఏకవ్ కనక్షను.
వెల: రూ. 665/- లు
ఎక్‌సైజు సుంకంతో (ఇతరవన్నులు అదనము.)

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

విశిష్టమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ ఆంటెన్నా వాడండి-ఆదర్శమైన ఔట్ డోర్ ఏరియల్

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సినీ ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, కాష్టల్ రోడ్డు, తణుకు (ప. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, చౌక్ బజార్, కర్నూలు
మాడారస్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వానవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మాపురం (ప. గ.) గుంటకల్లు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu, Phone: Madras: 22244&21747. Hyderabad:42703.